స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి 15 సంచిక: 52 | హైదరాబాద్ శుక్రవారం 23-2-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

పోటీలేకుండా నెగ్గిన కాంగ్రెసుఅభ్యర్థి మృతి

మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో దురదృష్ట సంఘటన

భోపాల్, ఫిబ్రవరి 22

మధ్యప్రదేశ్ శాసనసభకు బస్తర్ జిల్లా బిజాపూర్ నియోజక వర్గమునుండి పోటీలేకుండా యీ ఎన్నికలలో విజయం పొందిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ హిరాషా నిన్న బిజాపూర్ ఆసుపత్రిలో మరణించినట్లు నేడు వర్తమానము అందింది. ఆయన వయస్సు 57, చాలాకాలంగా రోగపీడితుడుగా ఉన్నారు- ఈ నియోజక వర్గము పెద్దూల్లు తెగలకయి ప్రత్యేకించబడినది.

పశ్చిమ నేపాల్‌లో విప్లవకారులకు, ప్రభుత్వ దళాలకు యుద్ధం

ఖాట్మండు, ఫిబ్ర 22

పశ్చిమ నేపాల్‌లోని వ్యాపార కేంద్రం కైలాఖాన్ వద్ద ఫిబ్రవరి 20 న సాయుధ నేపాల్ విప్లవకారులకు ప్రభుత్వ దళాలకు 4 గంటల పాటు తుపాకి యుద్ధం జరిగింది. ఒక విప్లవకారుడు చనిపోయాడు, నలుగురు గాయపడ్డారు. ఒకడు ప్రభుత్వానికి చిక్కాడు. భారతదేశంలోని బలరాంపూర్‌లో ఈ విప్లవకారులు శిక్షణ పొందుతున్నారని కూడా ఆరోపించబడింది.

మరో నెల దినాల్లో కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘం చర్చలు

ఇక 105 సీట్లకే పోలింగు జరగాలి

రాష్ట్రంలో మూడోరోజు జనరల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగింపు

హైదరాబాదు, ఫిబ్రవరి 22

ఆంధ్రప్రదేశ్‌లో మూడోరోజు పోలింగు నేడు ప్రశాంతముగా ముగియడంతో మొత్తం 800 అసెంబ్లీ స్థానాలలో పోటీలేకుండా అరుస్థానాలు కాంగ్రెసు గెలుచుకున్నందున, రామాయంపేట నియోజకవర్గంలో మార్చిలోగాని ఓటింగ్ జరుగదు కాబట్టి మొత్తం 195 నియోజక వర్గాలలో ఎన్నికలు ముగిసినటయింది.

దేశం మొత్తం మీద లెక్కతీసుకుంటే రేపుకూడా జరిగే పోలింగ్ అంశానికి 210 మిలియన్ ఓటర్లలో మూడింట రెండు వంతులమంది ఎన్నికలలో పాల్గొనినట్లవుతుంది

ఆంధ్రప్రదేశ్ 6 రోజుల పోలింగు కార్యక్రమంలో నేటికి మూడురోజుల కార్యక్రమం ముగిసింది. నేడు 9 శాసనసభ, 5 పార్లమెంటరీ నియోజకవర్గాలలో పోలింగు జరిగింది.

గద్వాల్, ఆదిలాబాద్, వరంగల్, మహబూబాబాద్, మిర్యాలగూడ పార్లమెంటరీ స్థానాలకు నేడు పాక్షికంగా పోలింగు జరిగింది. ఈ 5 నియోజక వర్గాలలో 18 గురు పోటీచేశారు. పార్లమెంటు ప్రస్తుత సభ్యులు శ్రీ జె. రామేశ్వరరావు, బాకర్ అలీ మీర్జా నేటి పోటీదార్లలో ముఖ్యులు. శ్రీ రామేశ్వరరావు గద్వాలనుండి, శ్రీ బాకర్ అలీమీర్జా వరంగల్ నుండి కాంగ్రెసు అభ్యర్థులు. శ్రీ రామేశ్వరరావుతో 4 గురు పోటీ చేశారు.

ఆచంపేట, అలంపూర్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ ఘనపూర్, భైరయాల్, చిల్లంచర్ల, హాన్‌పర్తి నేడు పోలింగు పూర్తయిన అసెంబ్లీ నియోజక వర్గాలు. కాంగ్రెసుస్థానాలకు పోటీచేసింది. కమ్యూనిస్టులు 5 చోట్ల, స్వతంత్రపార్టీవారు రెండు చోట్ల, జనసంఘంవారు రెండుచోట్ల పోటీచేశారు. మొత్తముపై ఇండిపెండెంట్లు 8 గురు. వీరిలో ఒకరు ఇంతవరకు ప్రముఖ కాంగ్రెసుగానుండి కాంగ్రెసు టికెట్ అభించనందున అందోళనపూరునుండి పోటీ చేసిన శ్రీ పాగా పుల్లారెడ్డి.

వరంగల్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి కనకరత్నమ్మ పోటీ చేస్తున్న హాన్‌పర్తి నియోజకవర్గంలో నేడు భారీ పోలింగు జరిగినట్లు వార్తలు వచ్చాయి.

హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు మాజీ ప్రధాన కార్యదర్శి, పబ్లిక్ సర్వీస్ కమిషన్ రిటైర్డు సభ్యుడుఅగు బాకరలీమీర్జా పోటీచేస్తున్న వరంగల్ పార్లమెంటరీ స్థానంలోని ఘనపురం స్థానానికి కూడా పోలింగ్ బాగా జరిగింది. బాకరలీ మీర్జాతో కమ్యూనిస్టు ప్రముఖుడు శ్రీ రామ్‌చాదం పోటీచేస్తున్నారు. అసెంబ్లీ స్థానానికి శ్రీ బేతి కేశవరెడ్డి మరి ముగ్గురు రంగంలో ఉన్నారు.

ఆదిలాబాద్ జిల్లా అరణ్య ప్రాంతములో ఉన్న ఆదిలాబాద్, ఆసిఫాబాద్ స్థానాలకు అంతగా ఎక్కువ పోలింగు జరుగలేదట.

బొమ్మనపల్లిలో కమ్యూనిస్టు గుండాయిజం

కాంగ్రెసు కార్యకర్తలపై దౌర్జన్యాలు

(మా. వి.)

హన్మకొండ, ఫిబ్రవరి 22

ఇందుర్తి నియోజకవర్గానికి చెందిన బొమ్మనపల్లి గ్రామములో 14 వ తేదీ రాత్రి స్థానిక కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రీ దేశిని మల్లయ్య (సర్పంచ్), గంపరాజయ్య, చతుర్వేదుల ధర్మయ్య, కానుగంటి భూమయ్య మొదలగువారు పార్టీ సానుభూతిపరులను, సభ్యులను దాదాపు 200 మంది ప్రోగుచేసుకొని లాఠీల యుక్తముగా స్థానిక కాంగ్రెసు కార్యాలయంమీద దాడిచేశారు- కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ గాజుల సోమయ్య, గురులింగం, మాచమల్ల ఐలయ్య, గుజ్జుల వెంకటరాంరెడ్డి, కాటిపల్లి వీరారెడ్డి, మాచమల్ల ఓదయ్య, వెంకటరామయ్య మొదలగువారల పైబడి సృహతప్పి పడిపోయే వరకు కమ్యూనిస్టులు కొట్టారు- శ్రీ మాచమల్ల ఐలయ్య చేతిని విరుగగొట్టారు

ఈ సంఘటన హన్మకొండ పోలీసు స్టేషన్‌కు తెలియజేయబడింది. కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ బి. లక్ష్మీకాంతారావు వెళ్ళి గాయపడ్డ వ్యక్తులను ఆస్పత్రిలో చేర్పించినారు- పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు.

రైలు ప్రమాదంలో 100 మంది మృతి

బొగోటా (కొలంబియా) ఫిబ్ర 22

కొలంబియాలోనిబ్యునవెంటూరా-కాలి రైల్వే లైను మీద నేడు ఒక ప్యాసింజరు రైలు, గుడ్సు రైలు ఢీకొన్నప్రమాదంలో 100 మంది మరణించారు.

ల్యూసెంథాల్ గని సంఖ్య ప్రమాదమృతుల 298 కి పెరుగుదల

సార్‌బ్రుక్కెన్, ఫిబ్రవరి 22

ఫిబ్రవరి 7 నజరిగిన ల్యూసెంథాల్ గని ప్రమాద మృతుల సంఖ్య నిన్న 298కి పెరిగింది. ఇంతవరకు అగుపించుట లేదని భావించబడిన వారి శవాలు గని అడుగు భాగములో అగుపించినవని నిన్న ఇచట ప్రకటించబడింది.

ఇంతవరకు గనినుండి 287 శవాలు బయటికి తీయబడినవి. తీవ్రముగా గాయపడిన 11 గురు వైద్యశాలలో మరణించారు. ఇంకా వైద్యశాలలో నున్న 45 గురిలో నొకరు ప్రమాద పరిస్థితిలోనే యున్నారు.

ఐదుఅంశాలు ఆధారంగా అభ్యర్థనకు పాక్ నిర్ణయం

రెండుదినాల ఉన్నతస్థాయి మంతనాల పిమ్మట స్పష్టీకరణ

కరాచీ, ఫిబ్రవరి 22

కాశ్మీర్ సమస్యపై మార్చినెల మధ్య భాగములో భద్రతా సంఘ సమావేశము జరిపించాలని ఐక్యరాజ్య సమితిని కోరేందుకు నేడు పాకిస్తాన్ నిర్ణయించింది. రెండుదినాల ఉన్నత స్థాయి మంతనాల అనంతరము పాకిస్తాన్ ప్రతినిధివర్గము భద్రతా సంఘములో కాశ్మీరు సమస్యా పరిష్కారానికయి కోరవలసిన అయిదుఅంశాలు కూడా నిర్ణయింపబడ్డాయి.

నేడు నిర్ణయింపబడిన ప్రకారం భద్రతా సంఘాన్ని పాకిస్తాన్ యీ దిగువ 5 అంశాలు ఆధారంగా కాశ్మీర్ సమస్యను చర్చించాలని అభ్యర్థిస్తుంది:

(1) వివాదం అసలు వ్యవహారమేమిటో తుట్టముగా భద్రతా సంఘం పరిశీలించాలి. (2) ప్రతిష్టంభనకు హేతువులు నిర్ణయించాలి. (3) 1949 ఆగస్టు 13న, 1949 జనవరి 5న కావింపబడిన సమితి తీర్మానాలు అమలు కాకపోవడానికి కెవరు బాధ్యులో తేల్చాలి. (4) జమ్మూ-కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారం ఉందని స్పష్టపరచాలి. (5) న్యాయమైన సమాన ప్రాతిపదికపై ఇండియాతో చర్చలకు సంసిద్ధత తెలుపాలి.

రెండు దినాల ఉన్నతస్థాయి చర్చలకు హాజరైన వారు వీరు: పాక్ విదేశాంగమంత్రిమంజూర్ ఖాదిర్, సమితిలోని పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధి జఫరుల్లాఖాన్, ఇండియాలోని పాక్ హైకమిషనర్ ఆగా హిలాలే, పాక్ విదేశాంగశాఖ కార్యదర్శి దెహల్వీ, అజాద్ కాశ్మీర్ అధ్యక్షుడు ఖుర్షీద్.

నేటి ఉదయం సమావేశానికి ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ అధ్యక్షత వహించాడు.

శ్రీమతి ఎస్. ఎల్. దేవి గెలుపు ఖాయం

అందోలు నియోజక వర్గంలో పోలింగ్ పరిస్థితి

(మా.వి)

జోగిపేట, ఫిబ్రవరి 22

మెదకుజిల్లా అందోలు నియోజక వర్గంలో 19 ఫిబ్రవరిన ప్రశాంతంగా పోలింగు జరిగింది. కాంగ్రెసుఅభ్యర్థిని శ్రీమతి ఎస్. ఎల్. దేవి సుమారు 12 వేల మెజార్టీతో గెలిచే సూచనలు కనిపించాయి. స్వతంత్ర అభ్యర్థి శ్రీబస్వ మాణయ్యకు పలు చోట్ల పోలింగ్ పంచ్లేదొయకలేదట యీ తాలూకాలో కాంగ్రెసు కార్యకర్తలు సమైక్యతతో పనిచేశారు. జిల్లా అధ్యక్షులు శ్రీ ఎస్. లక్ష్మారెడ్డి నిర్విరామంగా కృషిచేసిన విషయము పాఠకులకు విదితమే

పాకిస్తాన్‌కు పార్లమెంటరీ రాజ్యాంగానికై అభ్యర్థన

ఢాకాలో మృత వీరుల సంస్మరణోత్సవ సందర్భంగా

ఢాకా, ఫిబ్రవరి 22

నియోజక ఓటు ప్రాతిపదికపై ప్రజాస్వామిక మరియు పార్లమెంటరీ తరహా రాజ్యాంగాన్ని పాకిస్తాన్‌లో ప్రవేశ పెట్టాలని తూర్పు పాకిస్తాన్‌కు పూర్తిగా ప్రాంతీయ పరిపాలనాధికారము ఉండాలని పాకిస్తాన్ ప్రభుత్వాన్ని అభ్యర్థించుతూ నిన్న సాయంత్రము ఇక్కడ జరిగిన గోష్ఠిలో ఒక తీర్మానము ఆమోదింపబడింది. ఈ కార్యక్రమము మృత వీరుల సంస్మరణోత్సవ దిన సందర్భముగా ఏర్పరచబడింది.

ఢాకా విశ్వవిద్యాలయ న్యాయ కళాశాల సంఘం, మెడికల్ కాలేజి విద్యార్థుల సంఘాల సమష్టిగా ఏర్పాటు చేయబడిన ఈగోష్ఠిలో మాజీ ముఖ్యమంత్రి అతావుర్ రహమాన్‌ఖాన్ తూర్పు బెంగాల్ మాజీమంత్రి మహమూద్ అలీ ప్రసంగించారు. వైస్ ఛాన్సలర్ ఫకుల్దీన్ భాజీ మెహతాబ్ హుసేన్ ఈగోష్ఠికి అధ్యక్షత వహించారు. దీనికి హాజరయిన వారిలో ఢాకా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టరు మహమూద్ హుసేన్ ఉన్నారు.

జర్నలిజంలో డిగ్రీకోర్సు

జర్నలిజం విద్యాసంఘం సూచన

హైదరాబాదు, ఫిబ్రవరి 22

భారతదేశములోని విశ్వవిద్యాలయాలు ఒక సంవత్సరము జర్నలిజం డిగ్రీ కోర్సును ఆతర్వాత ఎం. ఎ. కోర్సును నిర్వహించాలని జర్నలిజం విద్యా భారతీయ సంఘము సూచించింది. సంఘ వార్షిక సమావేశము నిన్న నాగ్పూరులో ముగిసింది.

విశ్వవిద్యాలయాలందలి ప్రస్తుత జర్నలిజంశాఖలు క్యాంపెన్ పేపర్లను నడుపుచు, తగు లేబొరేటరీలను, గ్రంథాలయాలను, పఠనాలయాలను నిర్వహించుటకు గ్రాంట్సు కమిషన్, ఆయా రాష్ట్రప్రభుత్వాలు ఉదారంగా గ్రాంటు లివ్వాలని ఒక తీర్మానము ద్వారా కోరబడింది

జర్నలిజం అన్నివిధాల ఉపాధ్యాయులకు సభ్యత్వమునకు వీలుగా సంఘ నియమావళి మార్చబడింది. సంఘాధ్యక్షులుగా శ్రీ పి. పి. సింగ్ తిరిగి యెన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కె. ఇ. అయిపన్ యెన్నుకోబడ్డారు.

జిల్లా వెనుకబడిన వర్గముల సంఘ కార్యదర్శి వై. వి. సుబ్బయ్యనాయుడుగారు ఆంధ్రప్రదేశ్ నాల్గికి సంఘ ఉపాధ్యక్షులు అలూరు, శ్రీ వీరప్పరెడ్డిగారుగుంతకల్లుహరిజనసంఘ కార్యదర్శి తిప్పయ్యగారు, ద్రోణాచలం హరిజనహాస్టల్ కార్యదర్శి శ్రీ ఆర్. నాగప్పగారు, ఉలిందకొండ వొడ్డె సుంకన్న శ్రీరాములు, ప్రభృతులు వెంటనే ఉలిందకొండనుంచి వాయిర్‌లెస్ గ్రామముపోయి, ప్రతిపక్షము వారు, ఓటర్లకు కలిగించుచున్న యిబ్బందులను తొలగించి, ప్రజలు స్వేచ్ఛగా ఓటుచేయుటకు వీలు కలుగజేసి యున్నారు. పోలింగు జరిగిన విధానమునుబట్టి కాంగ్రెసు అభ్యర్థియగు, శ్రీ డి. సంజీవయ్యగారు 20 వేల ఓట్ల మెజార్టితో గెలువగలరని, శాసనసభ్యులు శ్రీ రాజారాంగారు, శ్రీ వై. వి. సుబ్బయ్యనాయుడుగారు ప్రకటిస్తున్నారు.

కాంగ్రెసు ప్రజల సమస్యల సమర్థంగా పరిష్కరిస్తుంది

మహారాష్ట్ర ముఖ్యమంత్రి అభిభాషణ

పూనా, ఫిబ్రవరి 22

మహారాష్ట్ర ప్రజలు ఎదుర్కొనే సమస్యల సమర్థవంతముగా పరిష్కరించలగ పార్టీ కాంగ్రెసు ఒక్కటేనని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.బి. చ్యవన్ సూచించారు.

శ్రీ చ్యవన్ నిన్న ఇక్కడ జరిగిన సభలో ప్రసంగిస్తూ గడచిన పద్నాలుగు సంవత్సరాలలో కాంగ్రెసు పాలనలో దేశము గమనార్హమైన అభివృద్ధిని సాధించినదన్నారు. ఈ ఎన్నికలలోగూడా కాంగ్రెసు ప్రజాబలముతో ఘన విజయాన్ని సాధించగలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రజలు చిన్న చిన్న పార్టీలకు ప్రోత్సాహమిస్తే మహారాష్ట్రం ఇబ్బందులలో చిక్కుకోగలదని నేడు దేశములో విచ్ఛిన్నకరశక్తులు తలెత్తుతున్నాయని హెచ్చరించారు మహారాష్ట్ర ముఖ్యమంత్రి.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య

20 వేల ఓట్ల మెజారిటీతో నెగ్గగలరని అంచనా

కర్నూలు, ఫిబ్ర 22

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కోడుమూరు నియోజక వర్గములో నెలరోజులనుంచి జరుగుచున్న యెన్నికల సంరంభము శాంతివాతావరణములో సమాప్తమయినది. పోలింగు రోజున ఉదయమునుంచి ప్రజలుఉత్సాహముతో, మగళవారము లతో వచ్చి కాంగ్రెసుకే మీ ఓటు శ్రీ డి. సంజీవయ్యగారికి గెలిపిస్తామంటూ ఓటుచేయుచున్నారు. యిరుపక్షాలవారికి కొన్ని ఘర్షణలు జరిగినప్పటికి, అంతా ప్రశాంతముగా జరిగినది. శ్రీ ముఖ్యమంత్రిగారు, స్వయముగా అన్ని పోలింగులు దర్శించి, సంతృప్తిని వెల్లడించి యున్నారు.

నాయకల్లుగ్రామంలో పోలింగులో శాంతియుతముగా ఓటు చేయుమని ప్రజలకు చెప్పుచున్న శ్రీ ముఖ్యమంత్రిని ప్రతిపక్షమువారైన, భూస్వాములు యెదురుతిరిగి, తీవ్రముగా మాట్లాడినప్పటికి శ్రీ డి సంజీవయ్యగారు, మందహాసముతో నగుచు నమస్కారములుచేసి శాంతిని ప్రకటించినారు, అంతలోనే అన్ని పోలింగులు సూపర్ వేజుచేస్తున్న గుత్తి హరిజన శాసనసభ్యులగు శ్రీ రాజారాంగారు,

డొమినికల్ రిపబ్లిక్‌లో అత్యవసర పరిస్థితి

సాంటోడోమింగో, ఫిబ్ర 21

డొమినికన్ రిపబ్లిక్‌లో నిన్న అత్యవసర పరిస్థితి ప్రకటించబడినట్లు తెలిసింది. అతివాదులు ప్రోత్సహించిన భయాందోళనవల్ల యీ ప్రకటన అవసరమైంది. నిన్న ఉదయం పలువురు వామపక్షీయులు అరెస్టు చేయబడ్డారు.

ఫ్లయింగ్ లేబొరేటరి

వచ్చేవారం అమెరికా ప్రయోగించగలదని ప్రకటన

కేప్ కానవరాల్ ఫ్లారిడా, ఫిబ్ర 22

సూర్యుని పరిశీలన కుద్దేశింపబడిన ఫ్లయింగ్ లేబొరేటరిని వచ్చేవారం అమెరికా భూప్రదక్షిణకై ప్రయోగిస్తుందని నిన్న యిచట అధికారిక ప్రకటించబడింది. భూమికి 560 కిలోమీటర్ల మేరలో యీ లేబొరేటరి ప్రయాణిస్తుంది. దీనికి "ఓసో" అని నామకరణం చేయబడింది. ఓసోవు 200 కిలోగ్రాములు. సంవత్సరం వ పనిచేయగలుగు దీనిలో సూర్యుని ధార్మికశక్తిని పరిశీలించుటకు పరికరాలుంటాయి. మూడు దశల డెల్టారాకెట్‌తో దీనిప్రయోగం జరుగుతుంది.

దేశస్తులపట్ల నెహ్రూ ప్రగాఢ విశ్వాసం

ప్రగతికి సామ్యవాదపరమైన దీక్ష, నిర్విరామకృషి అవసరమని ఉద్బోధ

పాటియాలా, ఫిబ్రవరి 22

"ఐకమత్యం, నిర్విరామకృషిద్వారా సామ్యవాద సౌభాగ్యమయ లక్ష్యంవైపు పురోగమించగల దృఢనిర్ణయ; శక్తి సామర్థ్యాలు భారతప్రజలకు ఉన్నాయన్న విశ్వాసం నాకు ఉంది" అని పేర్కొంటూ భారతప్రధాని శ్రీ నెహ్రూ నేడు తన ఎన్నికల ప్రచారోద్యమాన్ని ముగించారు.

శ్రీ నెహ్రూ నేడు పాటియాలాలో తుది ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించారు. ఆయన ఎన్నికల ప్రచారం పేరుతో దేశం నలుమూలలా పర్యటించి వందలాది సమావేశాలలో ప్రసంగించినప్పటికీ ఎన్నికల్ని గురించి చెప్పినది తక్కువే. ఆయన తన ప్రసంగాలన్నింటా సామ్యవాద లక్ష్యం, భారత విదేశాంగ విధాన సామంజస్యం, ప్రణాళికా ప్రగతి మున్నగు అంశాలనే ఎక్కువ ప్రస్తుటీకరించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ మునుపటి ఎన్నికలప్పుడు ఎప్పుడూకూడా ఇప్పుడంతగా పర్యటించలేదు. ఆయన 72 వ వత్సరాల వయస్సులో కూడా తన సారి పర్యటించిన 12 రాష్ట్రాల్లో ఆరు వారాలు పర్యటించారు. ఈపర్యటనలో ఆయన 150 ప్రసంగాలకు మించిచేశారు. కోటిమంది ప్రజలు తన సభలకు హాజరైనారనీ మరో కోటిమందిని తానుదారులవెంబడి కలిశాననీ ఆయనే ఇటీవల ఒక ప్రసంగంలో ప్రస్తావించారు. ఈపర్యటనలో శ్రీ నెహ్రూ మొత్తం 15 వేల మైళ్ళు విమానంలో, కారులో రైల్లో కూడా ప్రయాణంచేశారు.

తమ ప్రసంగాలలో శ్రీ నెహ్రూ కమ్యూనిస్టు పార్టీని జాతి వ్యతిరేకపక్షమన్నారు. ప్రజా సోషలిస్టు పార్టీ ఎటూ తేల్చుకోజాలని బలహీన పక్షమన్నారు. స్వతంత్రపార్టీ, జనసంఘం, ఇతర మతపక్షాలు సాంఘికంగా వెనుకబడినవన్నారు.

మొదట్లో తాను ఇంత భారీ పర్యటన చెద్దామనుకోలేదనీ, కాని తరువాత మన ప్రణాళికల్ని గురించి, సామ్యవాద లక్ష్యాన్ని గురించి, విదేశాంగ విధానాన్ని గురించి ప్రజలకు రకారకాల తప్పుడు ప్రచారాలు ఇతర పార్టీలు పాగిస్తుండడము గమనించి తాను ఇక ఎన్నికల ప్రచార పర్యటనకు పూనుకున్నానని శ్రీ నెహ్రూ తెలిపారు.

ఈ పర్యటనలో శ్రీ నెహ్రూ ఉదయమే 6 గంటలకు లేచేవారు. ఉదయము, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రికూడా సమావేశాలలో ప్రసంగించారు. అప్పుడిక రాత్రి ఖుజించి పైళ్ళు చూసుకొని అర్ధరాత్రి ఎప్పుడో నిద్రించేవారు. ఒకొక్కరోజు ఆయన 8 సమావేశాలలో కూడా ప్రసంగించి ఉన్నారు- ప్రతి చోట అశేషప్రజానీకం ప్రధానికి స్వాగతమిచ్చింది- ఈ విషయము ప్రస్తావించి నేడు ప్రధాని దేశజనాభా పెరగడం వల్లనో లేదా ప్రజలలో ఉత్సాహము అతిశయించడము వల్లనో తన సభలకు ప్రజలు మునుపటికన్నా అధికముగా హాజరయినట్లు గమనించానన్నారు.

కృష్ణమీద మరో రైలు వంతెన

విజయవాడలో శంకుస్థాపనోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 22

విజయవాడలో కృష్ణానదిపై మరో రైల్వే వంతెన నిర్మాణానికి నేడు దక్షిణరైల్వే చీఫ్ ఇంజనీర్ శ్రీ జి-వి-వారియర్ శంకుస్థాపన ఉత్సవము జరిపారు - ఈ వంతెనకు రు. 170 లక్షలు ఖర్చు అవుతుంది-

వంతెనమీద రైల్వేలైను వేయడానికి రెండుప్రక్కలా ఆలైనును కలుపుతూ అప్రోచ్ లైన్లు వెయ్యడానికి మొత్తము అయ్యే ఖర్చు 220 లక్షలుండగలదని అంచనా.

నగరంలో నేడు గొప్ప కాంగ్రెసు ఊరేగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 22

జంట నగరాల్లోని నియోజకవర్గాలలో 25 వ తేదీన పోలింగ్ సందర్భముగా 23 వ తేదీన సాయంత్రము కాంగ్రెసు తరపున బ్రహ్మాండమైన ఊరేగింపు ఏర్పాటవుతున్నది. ఈ ఊరేగింపులో జంటనగరాల్లోని కాంగ్రెసు అభ్యర్థులంతా పాల్గొంటారు.

రేపు నగరానికి రానున్న ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, ఇతర కాంగ్రెసు నాయకులుకూడా ఈఊరేగింపునకు నాయకత్వం వహించగలరు.

ఇండియాకు 25.3 కోట్ల అమెరికా గ్రాంట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

భారతదేశములో ఐదుప్రాజెక్టులకయి మొత్తము 25.3 కోట్ల ధనాన్ని గ్రాంటుగా ఇచ్చేందుకు అమెరికా భారత ప్రభుత్వాల మధ్య ఒప్పందాలు జరిగినట్లు నేడు అమెరికా రాయబారి గాల్‌బ్రేత్ చెప్పాడు.

ఈ గ్రాంట్లలో అధికభాగము మలేరియా నిర్మూలన కార్యక్రమానికి, ఇండియాలో ఆహారధాన్యాల నిలువ పరిచే సౌకర్యాల్ని రెట్టింపు గావించేందుకు వినియోగమౌతాయి మిగిలిన ధనము ఇంజనీర్లు కళానిపుణుల శిక్షణకు, బెంగ్లూరులోని సైన్సుకాలజీ ఇన్‌స్టిట్యూట్‌కు వెచ్చింపబడుతుంది.

అమెరికా గ్రాంట్లలో 4 కోట్లు అమెరికా డాలర్ల రూపములోను మిగిలిన 21.3 కోట్ల రూపాయల్లోనూ ఇవ్వబడుతున్నాయి. శాంతికి ఆహారము కార్యక్రమముక్రింద అమెరికా సప్లయి చేసిన వ్యవసాయ సరుకుల అమ్మకము ద్వారా లభించిన ధనమే రూపాయల గ్రాంట్లుగా తిరిగి ఇవ్వబడుతున్నది

చెస్టర్ బౌల్స్ రాక

అమెరికా అధ్యక్షుడు కెనెడీకి విదేశాంగ వ్యవహారాల సలహాదారు చెస్టర్ బౌల్స్ (మాజీ రాయబారి) 5 రోజుల పర్యటనపై 28 వ తేదీ ఉదయం ఢిల్లీవస్తున్నాడు. బౌల్స్ రాకకు ప్రత్యేక కారణమేమీలేదని నేడు రాయబారి గాల్‌బ్రేత్ ప్రస్తావించాడు. అయినా బౌల్స్ కాశ్మీర్ సమస్యపై కెనెడీ ప్రభుత్వ దృక్పథాన్ని గురించి నెహ్రూతో సవివరంగా చర్చిస్తాడని అనుకుంటున్నారు. బౌల్స్ 40 దినాల ఆసియా రాజ్యాల పర్యటన భాగంగా ఇండియా వస్తున్నాడు.

భాగ్యోదయ లాటరీపై నిషేధం

హైదరాబాదు, ఫిబ్ర 22

ఖాట్మండులోని నేపాల్ టి. బి అసోసియేషన్ వారి భాగ్యోదయ లాటరీ టికెట్ల అమ్మకం చెల్లనేరదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిషేధించింది.

ఓటు విలువ తెలిసిన అంధుడు, ముదుసళ్ళు

సూరత్, ఫిబ్ర 22

నిన్న పోలింగ్ జరిగిన జల్పాడ్ నియోజకవర్గంలోని ఒక పోలింగ్ బూత్‌కు వచ్చినట్లు చేసిన వారిలో 6 గురు అంధులు, 101 సంవత్సరాల ముదుసలిస్త్రీ ఒకరు ఉన్నారు.

బార్డోలి నియోజకవర్గంలో ఒక చోట పక్షవాతంతో బాధపడుతున్న ఒక ముదుసలివ్యక్తి బండిలోవచ్చి ఓటు వేసి వెళ్ళాడు.

కనకరత్నమ్మ, కేశవరెడ్డి గెలుపు ఖాయం

వరంగల్ జిల్లాలో ఎన్నికల వాతావరణం

(మా విలేఖరి)

వరంగల్, ఫిబ్రవరి 22

మహబూబాబాద్ పార్లమెంటు స్థానంలోని హన్‌పర్తి, చిల్లంచెర్ల, ఘనపురం, చేర్యాలల్లో నేడు రెండవ దఫా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. మేడారంసమ్మక్కజాతరమూలముగా యీనియోజకవర్గాలలోని దాదాపు 60 వేలమంది జనం ఓటింగ్‌కు హాజరుకాలేకపోయారు. అయినప్పటికి 50 నుండి 60 శాతంవరకు ఓట్లుపోలు అయ్యాయి.

మానిలేఖరి వివిధ పోలింగ్ కేంద్రాలలో పర్యటించి సేకరించిన సమాచారం ప్రకారం హాన్‌పర్తి, ఘనపురం సీట్లకు కాంగ్రెసు అభ్యర్థులు శ్రీమతి కనకరత్నమ్మ, బేతి కేశవరెడ్డి 5-6 వేల ఓట్ల మెజార్టితో గెలువగలరని భావించబడుతున్నది.

వరంగల్ జిల్లాలోని చెన్నూరు, పరకాల, నర్సంపేట, ధర్మసాగరం, వరంగల్ నిటి స్థానాలకు 25న పోలింగ్ జరుగుతుంది. కాంగ్రెసు, కమ్యూనిస్టు జనసంఘ నాయకులుతమయావచ్చక్తినీ యీ నియోజక వర్గాల్లో కేంద్రీకరిస్తున్నారు. కాంగ్రెసు అభ్యర్థులు గెలువడం ఖాయమని ప్రస్తుత వాతావరణాన్నిబట్టి పరిశీలకులు భావిస్తున్నారు.

బిహార్‌లోని 81 నియోజక వర్గాలు

21వ తేదీన పోలింగ్ సమాప్తి

పాట్నా, ఫిబ్రవరి 22

బిహార్ లోని 81 అసెంబ్లీ నియోజక వర్గాల్లో నిన్న పోలింగు ప్రశాంతంగా సమాప్తి అయింది. ఈ నియోజకవర్గాలలో 5 1/2 మిలియన్ల ఓటర్లు ఉన్నారు. పాట్నా జిల్లాలోని బిక్రమ్ బ్లాక్లోను ఒక డజన్ పోలింగు స్టేషనులలో నమోనాగా చేయబడిన సర్వే వల్ల 50 నుండి 60 శాతము ఓటర్లు నిన్నటి ఓటింగులో పాల్గొనినటుల తెలుస్తున్నది.

బిక్రమ్‌లో ఓటింగుకు వెళ్ళిన వారిలో 50 శాతము స్త్రీలు ఉన్నారట

బ్లాక్లో పోలింగులో పాల్గొన్న వారిలో 40శాతము స్త్రీలు ఉన్నారు పోలింగు వేళ్లదాటి పోయిన తర్వాత కొంతమంది ఓటర్లు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోలేక వెళ్ళి పోయారు. మారుపేరుతో వచ్చి ఓటు వేయ ప్రయత్నించిన ఇరువురు పోలీస్ కస్టడీలోకి తీసుకోబడినారు.

...—

మార్మగోవాలో స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ

పాంజిం, ఫిబ్రవరి 22

స్టేటుబ్యాంకాఫ్ ఇండియా మార్మగోవా శాఖ నిన్న ప్రారంభించబడినది. పాంజిమ్, వాస్కోడి గామాలో యిదివరకే దీనిశాఖలున్నవి. మపుశాలో ఈవారాంతంవరకు శాఖప్రారంభం చేయబడుతుంది.

రైల్వేలకు సహాయపడుట
మీ క్లెయిముల నివారణకు సహాయపడుటే!

సాధారణ వ్యాపారపు వస్తువులు మరియు వివిధ రకముల వస్తువులుగల అనేక ప్యాకెట్లు క్లెయిము చేయకుండా మరియు రైల్వేలకు సంబంధించకుండా తరుచుగా మా వద్ద పడివుండుట సంభవించుచున్నది. దీనికి కారణము అర్థరహితముగాను, తప్పుగాను అడ్రసుల గుర్తించుటే. కావున దిగువ నుదాహరించిన ప్రకారం అనుసరించి జాతికి మరియు వ్యాపారమునకు "నష్టములు" సంభవించకుండా వుండుటకు రైల్వేలకు సహాయపడవలెనని కోరనైనది.

విదేశ ప్రదేశములో పంపించు వారు లేక తీసుకొనే వారి పేరు మరియు పూర్తి అడ్రసు గుర్తించుచు ప్యాకేజీల లోపలి భాగమున ప్యాకింగ్ స్లిప్‌ను ఉంచవలెను.

పూర్తి పెద్దతరములలో చేరవలసిన స్టేషన్ పేరు సరిగాను అర్థమయ్యే విధముగాను ప్యాకేజీలపైన వ్రాయవలెను.

ప్యాకేజీలపైన నగల పాత మార్కులు తుడిచి వేయవలెను

ప్యాకేజీలు తడిసి చెడిపోకుండా వుండుటకు పీస్ గుడ్స్ బేల్స్ లోపలి ప్యాకింగ్ గట్టివాటర్ ప్రూఫ్ లేక కనీసపు గేజ్ "800" అల్కథేన్ ఫిల్మ్‌తో తగినంత గట్టిగా ప్యాక్ చేయుట.

క్లెయిముల నివారణకు మరియు వ్యాపారమునకు జాతికి నష్టము కలుగకుండా రైల్వేలకు సహాయపడండి.

సెంట్రల్ మరియు వెస్టర్న్ రైల్వేలు

కావలెను

నరత్‌నగర్ లోగల ఒక సైకిళ్ళ విభాగములను తయారు చేయు ఫ్యాక్టరీకి అన్ని వర్గములలో బాగా నిపుణులు మరియు కొద్ది నిపుణత్వముగల పనివాండు కావలెను. దరఖాస్తులు ఇంగ్లీషులో ఈ క్రింది అడ్రసుకు పంపవలెను.

బాక్స్ నెం. 196
C/o. గోలకొండ పత్రిక
హైదరాబాద్.

రు. 6 కే
రిస్టువాచి!
15 జ్యూయల్సు రిస్టు వాచీలు 5 సం॥ వూచీ గలవి— చెయిన్ పద్ధతిన రు. 6/-లకే వస్తుంది. పోస్టేజి అదనం. ఇంగ్లీషులోనే పెద్ద అక్షరాల్లో మీ అడ్రసు వ్రాయండి:
SWISS WATCH Suppliers
(G. P.) Faridabad, (Punjab.)

ప్లవ సం॥ మాఘ బ॥ చవితి
తె 4.56 వా స్త సా 4 29
రా వ 1.21 మొ: 3-7 వరకు
(శాలివాహన శకము: 4-12-1883)
28-2-1962 శుక్రవారం

"ఇయ్యఖిలముసృజియిం
పంగ నెయ్యది ప్రభు
వమ్మహామహిత
భూతము పొందయ్యెడి
శుభంబు దపమునం
జయ్యన సిద్ధించు నది
విసంశయ మనఘా."

—భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 35280

28 ఫిబ్రవరి 1962
శుక్ర వారము

రాజధానీ నగరములో ఎన్నికలు

—○—

రాజధానీ నగరములో ఎన్నికలు ఎల్లుండి జరుగగలవు.

హైదరాబాద్ పార్లమెంటరీ నియోజక వర్గములోని అన్ని శాసనసభ స్థానాలకును, లోక సభా స్థానానికిని పోలింగ్ జరుగుటతో మన రాష్ట్రమున ఎన్నికల గ్రంథములోని తుది అధ్యాయము పూర్తి కాగలదు. రాజధానీ నగరములోని ఎన్నికలు మిక్కిలి ముఖ్యమైనవి. ప్రజాభిప్రాయమును తీర్చిదిద్దగల విద్యావంతులకు రాజధానీ నగరము నిలయమై యున్నది. కావున నగరము నందలి రాజకీయాలు ఆరోగ్యకరమైన విధానాల ద్వారా రూపొందుట మిక్కిలి అవసరము. గడచిన రెండు సాధారణ ఎన్నికలలో నగర పౌరులు తమ ఓటుహక్కును మిక్కిలి వివేకముతో సద్వినియోగము చేసినారని చెప్పవచ్చును. ఈ పర్యాయముగూడ గడచిన రెండవ సాధారణ ఎన్నికలలోవలె నగర ఓటర్లు విజ్ఞతతో తమ ఓటుహక్కును వినియోగించగలరని ఆశించుచున్నాము.

ఈసారి హైదరాబాదు నగరములో కమ్యూనిస్టుపార్టీ రెండు సీట్లకు మాత్రమే పోటీ చేయుచున్నది. అసలు హైదరాబాదు పార్లమెంటరీ నియోజక వర్గములో కమ్యూనిస్టుపార్టీ ఒకే ఒక శాసనసభ స్థానానికి మాత్రమే పోటీ చేయుచున్నది. ఇంతకు పూర్వము ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ గా వించిన అభ్యర్థిత్వము యీసారి కనుపించుటలేదు. విజ్ఞులైన నగర పౌరులు కమ్యూనిస్టు పార్టీ స్వరూపమును సరిగా గుర్తించి నందువలన కమ్యూనిస్టు పార్టీతో కలిసి మెలుచుకొని కేవలము నామకార్థము రెండు స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టి తృప్తి జెందవలసిన అనివార్య పరిస్థితి యేర్పడినది. ఇంతకు పూర్వము జరిగిన రెండు సాధారణ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ కొందరు మంచి పేరుగల స్వతంత్రులను తమవైపునకు ఆకర్షించుకొని పి. డి. యఫ్. వంటి ఎన్నికల పార్టీ నొకదానిని నెలకొల్పుట జరిగినది. మొదటి ఎన్నికలలో యీ పి. డి. యఫ్. ను బలపరచిన డాక్టర్ జయసూర్య వంటి మహాశయులు రెండవ ఎన్నికలలో దానితో సంబంధమును త్రెంచుకొని మూడవ ఎన్నికలు వచ్చువరకు కమ్యూనిస్టు పార్టీతోను, దానికి సంబంధించిన అన్ని సంస్థలతోను సంబంధములను తెగత్రెంపులు చేసుకొనినారు. ఈ పరిణామము గమనించదగినది. ఆనాడు పి. డి. యఫ్. పట్ల కొద్దియోగొప్పయో సానుభూతి గలిగిన కమ్యూనిస్టేతరులందరు దానితో పూర్తిగా సంబంధములు వదలుకొనినందు వలన కమ్యూనిస్టుపార్టీ కమ్యూనిస్టుపార్టీగా మాత్రమే మిగిలిపోయినది. తత్ఫలితముగ దాని బలము సంపూర్ణముగ క్షీణించిపోయినది. జిల్లాలలో, గ్రామాలలో భూస్వాముల వెనుక దాగుకొనవలసిన పరిస్థితికి దిగజారిన కమ్యూనిస్టుపార్టీకి యీనాడు జంటనగరాలలో అన్ని స్థానాలకు అభ్యర్థులైనను దొరుకక పోవుట గమనించదగిన విశేషము. గడచిన రెండు సాధారణ ఎన్నికలలో జంట నగరాలయందు కమ్యూనిస్టులు చిత్తుగా ఓడిపోయినారు. కామరేడు మగ్దూమొహియుద్దీన్ వంటి ప్రథమశ్రేణి కమ్యూనిస్టు నాయకునికి నగరములోను, నగర పరిసర జిల్లాలోను ఘోరపరాజయము తప్పలేదు. ఈ సారి గూడ అదేవిధముగ నగర ఓటర్లు కమ్యూనిస్టు అభ్యర్థులను నిరాకరించగలరని దృఢముగా విశ్వసించవచ్చును.

గడచిన యెన్నికలలో సోషలిస్టుపార్టీవారు కొంత హడావుడి గావించియున్నారు. జంట నగరాలలో చాల స్థానాలకు అప్పుడు సోషలిస్టుపార్టీ పోటీ చేసియుండెను. కాని యీ సారి ఆపార్టీ ప్రధాన ఒకే ఒక శాసనసభ స్థానానికి అభ్యర్థిని నిలబెట్టుట జరిగినది. గడచిన ఎన్నికలలో సోషలిస్టుపార్టీ సాధించిన విజయాలు యేమియును లేవు. చరిత్ర పునరావృత్తమగుచుండునని ఆర్యోక్తి. ఈ ఒకే ఒక అభ్యర్థి శాసనసభలోనికి వెళ్ళకలిగి చేయునది యేమియును లేదు. ఇంతకు పూర్వము ఎన్నికలలో యీపార్టీ అభ్యర్థులను నిరాకరించిన విధముగ యీ సారిగూడ నగర ఓటర్లు యీ అభ్యర్థిని నిరాకరించగలరని విశ్వసించుచున్నాము. ఈసారి సోషలిస్టు అభ్యర్థి పోటీచేయుచున్న స్థానమును యింతకు పూర్వము కాంగ్రెసు అభ్యర్థి గెలుచుకొనియుండెను. పూర్వము వలెనే యీ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెసు అభ్యర్థి విజయానికి తోడ్పడగలరని ఆశించుచున్నాము.

ఈసారి నగరములో ప్రత్యేకముగ గమనించదగినశక్తి మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్. మొదటిరెండు ఎన్నికలలో ప్రచ్ఛన్నముగాయుండిన యీ శక్తి యీసారి ప్రత్యక్షముగ రంగములోనికి దిగినది. మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్ చరిత్ర తెలియని వారెవరును నగరములో లేరు. పోలీసుచర్యకు ముందు యీ సంస్థగావించిన రాక్షస చర్యలు సుప్రసిద్ధమైనవి. నూటికి పది మాత్రమే జనాభాగలిగిన ఒక ప్రత్యేక మతానికి చెందిన వారు సమస్త ప్రజల మీద అధికారమును సంపాదించి పరిపాలనను కొనసాగించవలెనని భావించి, అందుకొరకు ఫాసిస్టు విధానాలను అనుసరించి, దౌర్జన్య చర్యలనుగావించి, అరాజకమును వ్యాపింపజేసి నెత్తురుటేరులను ప్రవహింపజేసినదీ మజ్లిస్ సంస్థ. ఈ మజ్లిస్ సంస్థ గావించిన లూటీలు, గృహదహనాలు, విధ్వంసక కృత్యాలు తెలంగాణములోని ప్రతి పల్లెటూరుకును వ్యాపించి సమస్త భారతదేశానికి, ప్రపంచానికి సుపరిచితమైనవి. ఈ సంస్థ యీనాడుతిరిగి తలయెత్తి రాజకీయాలలో జోక్యము కలిగించుకొనుట భారతదేశ సమైక్యతకు, జాతీయతకు, ప్రజాస్వామికమునకు అత్యంత హానికరమైన సంఘటన. ఈసంస్థ తమకేదో త్రవ్వితలయెత్తునని ముస్లిములు భావించినచో అంతకన్న పొరపాటు మరేమియును ఉండజాలదు. ఈ సంస్థవలన అందరికన్న యెక్కువ హాని ముస్లిములకే కలుగగలదని వారు గుర్తించవలసియుండును. మజ్లిస్ సంస్థ గావించుచున్న విషప్రచారానికి ముస్లిములు మోసపోరాదని హెచ్చరించుట యీ సందర్భమున మాకర్తవ్యమైయున్నది. మ్యునిసిపల్ ఎన్నికలలో యీసంస్థకు కొన్ని సీట్లను సంపాదించి పెట్టిన ఓటర్లు ఘోరమైన పొరపాటు గావించినారు. ఈ పొరపాటును యీ సాధారణ ఎన్నికలలో తిరిగి వారు చేయరని మేము ఆశించుచున్నాము. మత విద్వేషపూరిత శక్తులకు తగిన గుణపాఠమును చెప్పవలసిన బాధ్యత నగరఓటర్ల మీదగలదు. నగర ఓటర్లు యీ బాధ్యతను సక్రమముగా నిర్వహించగలరని మాకు సంపూర్ణ విశ్వాసముగలదు. ఇంతకు పూర్వమువలెనే యీసారిగూడ నగర ఓటర్లు కాంగ్రెసు సంస్థలోను, శ్రీ నెహ్రూ నాయకత్వములోను సంపూర్ణ విశ్వాసము ప్రకటించి కాంగ్రెసు అభ్యర్థులకు ఘనవిజయమును కలిగించగలరని నమ్ముచున్నాము.

రాష్ట్రంలో మరో 79 నియోజక వర్గాల్లో నేడే పోలింగ్

నేటితో 30 పార్లమెంటు స్థానాలకు కూడా పోలింగ్ పూర్తి

హైద్రాబాద్, ఫిబ్రవరి 22

ఆంధ్రప్రదేశ్ లో రేపు మరో 79 శాసన సభా నియోజక వర్గాలలో 77 స్థానాలకు పోలింగు జరుగుతుంది. ఈ నియోజక వర్గాల ఓటర్ల సంఖ్య 50.74 లక్షలు. ఒక నియోజక వర్గంలో యేకగ్రీవ యెన్నిక జరిగినందున అచట పోల్ వుండదు. శ్రీ నరసింహారెడ్డి మృతి వల్ల రామాయంపేట నియోజకవర్గ పోలింగ్ మార్చి 11 కు వాయిదాపడింది.

37 పార్లమెంటు నియోజక వర్గాలలో పాక్షికంగా పోల్ వుంటుంది. రేపటితో 43 పార్లమెంటు స్థానాలకు గాను 30 కి పోలింగు ముగుస్తుంది. లోక సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్, కేంద్రమంత్రి శ్రీ వి. గోపాల్ రెడ్డి, కేంద్ర ఉప మంత్రి శ్రీ బి ఎస్- మూర్తి, శ్రీ ఎన్.జి. రంగా, శ్రీ రావి నారాయణరెడ్డి, ఎన్. శంకరరెడ్డి, ఎన్. రంగారెడ్డి భవిత వ్యత రేపు తేలిపోతుంది. వీరంతా పోటీచేయుచున్న పార్లమెంటరీ నియోజకవర్గాలలో రేపే పోలింగు పూర్తవుతుంది.

77 శాసన సభా స్థానాలకు 252 గురు రంగంలో నున్నారు. అందు 44 గురు ప్రస్తుత సభ్యులు 44 గురిలో ఇద్దరు మహిళలు.

కాంగ్రెస్ పార్టీ 77గురిని, కమ్యూనిస్టుపార్టీ 84 గురిని, స్వతంత్ర పార్టీ 89 గురిని, జనసంఘం 16 గురిని, రిపబ్లికన్ పార్టీ 6 గురిని, సోషలిస్టుపార్టీ ఇద్దరిని, ప్రజాసోషలిస్టు పార్టీ ఇద్దరిని నిలిపింది 75 గురు ఇండిపెండెంట్లు గూడా రేపటి పోలింగ్‌లో నున్నారు.

ప్రజాపార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం విశాఖపట్నం నుండి పోటీ చేస్తున్నవారిలో ముఖ్యులు. వీరు నామినేషన్ దాఖల్ చేసిన మరో నియోజకవర్గం విశాఖపట్నం జిల్లా మాడ్గులలో ఫిబ్రవరి 19 న పోలింగ్ జరిగింది.

శాసనసభలో గొప్పవక్తగా పేరు మోసిన ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అవిభక్త మద్రాసు రాష్ట్రములో సభ్యులుగా నుండేవారు. అప్పటినుండి యిప్పటి వరకు వీరు ఎం.ఎల్.ఏ. గా వుంటున్నారు. యీ యెన్నికల్లో గోపాలకృష్ణయ్యతో సత్తెనపల్లి నుండి కాంగ్రెస్, జనసంఘ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఇచట పోలింగు రేపే.

భద్రాచలంనుండి శ్రీమతి వాణీ రమణారావుతో కమ్యూనిస్టు అభ్యర్థి పోటీ చేయుచున్నారు. వీరిద్దరి పోటీ త్రివంగానే వుంది.

ఈ దిగువ శాసన సభ, లోక సభ స్థానాలకు రేపు పోలింగు జరుగుతుంది.

శాసనసభ నియోజక వర్గాలు. ఇచ్ఛాపురం, తెక్కలి, బొబ్బిలి, బలిజపేట, పుంకూరు, చీపురుపల్లి, విజయనగరం, రేవిడి, విశాఖపట్నం, అనకాపల్లి, బొద్దం, కొండకర్ల, నర్సిపట్నం, బూర్గుపూడి, పెద్దాపురం, పిఠాపురం, శాళ్ళరేవు, జెయ్యూరు, రాజోలు, అచంట, పెనుగొండ, పోలవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు, ముదినేపల్లి, జగ్గయ్యపేట, తిరువూరు, మల్లేశ్వరం, బందర్, కూచినపూడి, పొన్నూరు, సత్తెనపల్లి, మాచెర్ల, మారుతూర్, అద్దంకి, అమ్మనబ్రోలు, పొదిలి, కనిగిరి, ఉదయగిరి, కోవూరు, నెల్లూరు, సూళ్ళూరుపేట, యర్రేడు, నగరి, చిత్తూరు, కుప్పం, పైలేరు, లక్కిరెడ్డిపల్లి, ఐద్వేలు, మిడుకూరు, పులివెందల, గోరంటల, పెనుకొండ, ధర్మవరం, అనంతపూర్, కోసిగి, పుట్టికొండ, నందికొట్కూరు, నంద్యాల, యర్రగొండపాలెం, కల్వకుర్తి, కొడంగల్, ఇబ్రాహింపటం, విశారాబాదు, రామాయంపేట, గజ్వేల్, జూకల్, నిజామాబాదు మైదారం, బుగ్గారం, ఇందుర్తి, కమలాపూర్, బూర్గంపాడు, భద్రాచలం, వేమూర్, రామన్నపేట, నకిరెకల్, హుజూర్ నగర్, దేవరకొండ.

పార్లమెంటు నియోజకవర్గాలు: శ్రీకాకుళం, పార్వతీపురం, చీపురుపల్లి, విశాఖపట్నం, అనకాపల్లి, నర్సాపట్నం, రాజమండ్రి, కాకినాడ, అమలాపురం, నర్సాపూర్, ఏలూరు, గుడివాడ, విజయవాడ, మచిలీపట్నం, తెనాలి, గుంటూరు, మార్కాపూర్, ఒంగోలు, కావలి, వెల్లూరు, తిరుపతి, చిత్తూరు, రాజంపేట, హిందూపూర్, అనంతపూర్, ఆదోని, కర్నూలు, మిర్యాలగూడ, మహబూబ్ నగర్, వికారాబాద్, మెదక్, నిజామాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, ఖమ్మం, నర్సిపట్నం, నల్గొండ

...—

రువాండా ఉరుండి స్వాతంత్ర్యం

బెల్జియం దాన్ని రెండవ కాంగోగా మార్చకుండా చూడాలని శ్రీ ఝా

న్యూయార్క్, ఫిబ్ర 22

రువాండాఉరుండి స్వాతంత్ర్యాన్ని పొందినమీదట ఆదేశంలో బెల్జియము సైన్యాలు ఉంచబడే అవకాశం ఉన్నదని ఐక్యరాజ్యసమితి ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని సమితిలోని భారత స్థిరప్రతినిధి శ్రీ సి ఎస్. ఝా పేర్కొన్నారు.

104 గురుసభ్యులుగల ధర్మకర్తృత్వ కమిటీ సమావేశములో ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం ఇవ్వడానికి పూర్వము చేయబడే ఏర్పాట్లు రువాండాఉరుండి భవిష్యత్తుకు ప్రజల సార్వభౌమాధికారానికిభంగకారిగా పరిణమించకుండా చూడాలనికోరారు శ్రీ ఝా.

లాబీలలో ఆఫ్రికా-ఆసియాదౌత్య వర్గాలు సహితంబెల్జియం పరిపాలకులు రువాండా ఉరుండికి స్వాతంత్ర్యమివ్వడానికి తగుఏర్పాట్లు ఏమీ చేసినటులు కాన్పించుటలేదని అది రెండవకాంగోగామారే అవకాశంకలదనిఅభిప్రాయపడినవి.

రువాండా ఉరుండిస్థానికప్రభుత్వం మరియు ప్రజల అభీష్టానికి వ్యతిరేకముగా తాము తమ సైన్యాల ఉంచమని బెల్జియంపామీఇచ్చినా ఈప్రాంతములో సమితి ప్రయోజనాల గూడా జాగ్రత్తగా పరిపాలించుకోవాలని భారత ప్రతినిధి శ్రీ ఝా అన్నారు.

—

శ్రీశైలంలో శివరాత్రి ఏర్పాట్లు

హైద్రాబాదు, ఫిబ్ర 22

మార్చి 4వ తేదీన మహాశివరాత్రి పండుగ సందర్భముగా శ్రీశైలానికి ఒకలక్షపైగా యాత్రికులు పోతారని అంచనా వేయబడినది వీరికితగు సౌకర్యములకై ఏర్పాట్లు జరుగుచున్నవి.

రాష్ట్రప్రధానకేంద్రంనుండి భారత్ స్కౌట్స్ గైడ్సును సౌకర్యముల ఏర్పాటుకై శ్రీశైలము, శ్రీకాళహస్తికి పంపించుటకు నిశ్చయించినారని తెలుస్తున్నది. ఈ రెండు యాత్రా స్థలాలకు 800 మంది స్కౌట్సు, గైడ్సును పంపిస్తారు. యీ సేవాశిబిరాలను నిర్వహించుటకు రాష్ట్రప్రభుత్వముకొంతధనమునుమంజూరుచేసినది.

వరంగల్‌లో పశువుల ప్రదర్శన

వరంగల్, ఫిబ్ర 22

పశువైద్యశాఖ నిర్వహించు ప్రాంతీయ పశుప్రదర్శనము (1961-62) ఈ నెల 27, 28 తేదీలలో హనుమకొండప్రభుత్వ బహుళార్థసాధకోన్నత పాఠశాల ఆవరణలో జరుగును.

ఈ పశు ప్రదర్శనంలోనే ఒక ఎగ్జిబిషన్‌ను కూడా యేర్పాటు చేస్తారు. దీనిలో వివిధ జిల్లాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను నిర్వహించుఆయా శాఖలు పాల్గొంటాయి.

27వ సాయంత్రము వరంగల్ జిల్లాలోని పౌరసంబంధ సమాచారశాఖ ఫిల్ము యూనిట్ వారు "భారతీయకర్షకుల జీవితంలో పశుసంపద" అనుఅంశముపై ఒక ఫిల్మును ప్రదర్శిస్తారు.

—...

హుజూర్ నగర్ తాలూకాలో జరిగిన అల్లర్లు

హైద్రాబాదు, ఫిబ్ర 22

హుజూర్ నగర్ తాలూకాలో జరిగిన అల్లర్ల ఫలితంగా 8 మందికమ్యూనిస్టు కార్యకర్తలను అరెస్టు చేసినందుకుగాను, పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్‌ను శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య మరియు రావినారాయణరెడ్డి కలసి మాట్లాడారు.

శ్రీ పి. సుందరయ్య కోరిక ప్రకారము కమ్యూనిస్టు కార్యకర్తలను బెయిలుపై విడుదలచేయుటకుపోలీసు ఇన్స్పెక్టరు జనరల్ ఒప్పుకున్నాడు. అరెస్టు చేయబడిన కార్యకర్తల చేతులకు బేడీలు వేశారను విషయమై దర్యాప్తు చేస్తానని వాగ్దానం చేశారు.

...—

ఆసిఫ్ నగర్ నియోజకవర్గం

హైద్రాబాద్, ఫిబ్రవరి 22

ఆసిఫ్ నగర్ నియోజక వర్గంనుండి పోటీ చేస్తున్న శ్రీ వందేమాతరం వీరభద్రరావు (ఇం) తన ముగ్గురు అనుచరులతో మొన్న రాత్రి మీటింగులో పాల్గొని తిరిగివచ్చిన తరువాత వారి ఎన్నికల కార్యాలయంపై దాడి చేసి కొందరు వారిపై చేయి చేసుకున్నారు.

పోలీసు అసిస్టెంటు కమీషనర్ శ్రీ కిషన్ సింగ్ వెంటనే అక్కడికి పోయి గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్చారు. కొద్దిగాయాలు తగిలిన వారికి కట్టుకట్టి డిస్‌చార్జి చేశారు.

పోలీస్ అసిస్టెంట్ కమీషనర్ శ్రీ రాజేశ్వర్ అల్లరిజరిగిన ప్రాంతానికి పోయి ఆ ప్రాంతంలో తిరిగి అల్లరులు జరుగకుండా కట్టుదిట్టములు చేశారు.

అనుమానమున్న నలుగురిపై కేసు నమోదు చేయబడినది.

— —

మున్సిపాలిటీలకై ఋణాలు

హైదరాబాదు, ఫిబ్ర 22

ఆంధ్ర ప్రాంతంలోని 9 మున్సిపల్ కౌన్సిళ్ళు మరియు స్థానిక సంస్థలు తక్కువ జీతంగల ఉద్యోగులకై 78 గృహాలను నిర్మించుటకు రు. 5 లక్షల ఋణాల మంజూరు చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరినది. ఋణాలకై అప్లయి చేసినమున్సిపాలిటీలుస్థానిక సంస్థలు ఈక్రింద ఇవ్వబడినవి:- కోసిగి పంచాయతి (కర్నూలుజిల్లా) రూ. 12,800; ఆలూరు పంచాయతి (కర్నూలుజిల్లా) రూ. 12,800; పాలమూరు పంచాయతి (పశ్చిమగోదావరిజిల్లా) రూ. 19,800; ప్రొద్దుటూరు (కడపజిల్లా) రూ. 88,4) ; ఒంగోలు మున్సిపాలిటీ (గుంటూరుజిల్లా) రూ. 76,800; తుని మున్సిపాలిటీ (తూర్పుగోదావరిజిల్లా) రూ. 25,600; ఆదోని మున్సిపాలిటీ (కర్నూలుజిల్లా) రూ. 96,000; కర్నూలుజిల్లా పరిషత్ రూ2,05,600.

—...

మధ్యప్రదేశ్‌లో మరో 48 నియోజకవర్గాలందు పోలింగ్ పూర్తి

భోపాల్, ఫిబ్రవరి 22

మధ్యప్రదేశ్‌లో మరో 49 నియోజకవర్గాలందు నేడుపోలింగు జరిగింది. వీటిలో 15 కొండ తెగల వారికి, 5 షెడ్యూల్డు కులాలకు కేటాయించబడిన నియోజకవర్గాలు.

24 జిల్లాలలో విస్తరించి యున్న వీటి ఓటర్లసంఖ్య 26 లక్షలకు పైగా నుండి. ఈ జిల్లాలకు చెందిన 20 పార్లమెంటు స్థానాలకు గాను 19కి యిదివరకే పోలింగు ప్రారంభమైంది మిగిలిన ఒకదానిలో నేడు పోలింగుప్రారంభింపబడింది. నేటితో 60 శాతము ఓటర్లు పోలింగులో పాల్గొనినట్లే.

పైనియోజక వర్గాలందు 240గురు శాసన సభకు, 86 గురు లోకసభకు పోటీలో నున్నారు. బిలాస్ పూర్ లోకసభ నియోజక వర్గంలో రామరాజ్య పరిషత్తు వాయకుడు శ్రీ సత్యనారాయణ కెమ్రియాల్ జనసంఘం, స్వతంత్ర, ఇండిపెండెంటు అభ్యర్థులతో పోటీపడ్డారు. నేటి పోలింగ్ తో కట్టూ మంత్రివర్గ మండలి 6 గురు మంత్రుల భవితవ్యత కూడ తేలిపోయింది,

ప్రస్తుతకాలంలో రాయబారుల పాత్ర

అతి సున్నితమైనదిగా తయారైందని ఫ్రెంచి రాయబారి వివరణ

హైద్రాబాదు, ఫిబ్రవరి 22

రాజకీయ సంబంధాలు శ్రవణ సౌకర్యాలు దూర ప్రాంతాలలో ఉండిగూడా వ్యవహారాల మాటుకునేందుకు సంప్రదించుకొనేందుకు అవసరమయిన హంగులు పెంపొందడంవల్ల యీ కాలములో రాయబారుల ప్రాధాన్యం నిర్వహింపవలసిన పాత్ర తగ్గిపోతున్నవని ఈ విధంగా రాయబారులు లేక దౌత్య ప్రతినిధుల స్వేచ్ఛగూడా తగ్గిపోయిందని భారత దేశములోని ఫ్రాన్సు రాయబారి జీన్ పాల్ గార్నెర్ ఇక్కడ అభిప్రాయ పడినారు. ఈ రోజులలో దౌత్య ప్రతినిధులకు అధికస్వేచ్ఛ అవసరములేదని పూర్వకాలములో అట్టి అవసరం అవకాశము ఉండేవని అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశములో ప్రసంగిస్తూ భారత దేశములోని ఫ్రాన్సు రాయబారి యీ కాలములో రాయబారుల కుండవలసిన లక్షణాలు వారు నిర్వహించవలసిన పాత్రను వివరించారు. పరిస్థితులుతీవ్రగతిన మారుతూ ప్రపంచము సన్నిహిత మవుతున్నా రాయబారుల స్వేచ్ఛ తగ్గిపోలేదని రాయబారులు తమ ప్రభుత్వాల విదేశాంగ మంత్రాంగం నుండి వివిధ సమస్యలపై ఎప్పటికప్పుడు ఆదేశాలందుకొనడమే కాక వానిని ఆచరణలో పెట్టడం అందువల్ల కలిగే లాభనష్టాల వివరించడం ముందు అనుసరించదగిన లేక రూపొందించు కొనవలసిన విధానాల చర్చించుకొనడం జరుగుతూ ఉంటుందని యీ విధంగా రాయబార ప్రతినిధులు తమ దేశాల ప్రభుత్వాల విధానాల నిర్ణయములో కీలకమయిన పాత్రనే వహిస్తారని వీరుచెప్పారు.

ఈ రోజుల్లో రాయబారికి తాను అన్నివిషయాలు ఎరిగిన సర్వజ్ఞునిగా లేక విజ్ఞానిగా చెప్పుకోవలసిన లేక కాన్పించ వలసిన అవసరము లేదని జీన్ పాల్ గార్నెర్ అన్నారు. దౌత్య ప్రతినిధులు వాగ్దానాల చేయడంలో చాలా రిజర్వుడ్‌గాను ఇచ్చిన వాగ్దానాల నెరవేర్చడములో సున్నితమయిన బుద్ధితో వ్యవహరించాలని సలహాఇచ్చారు.

—...

బిహారులో మూడవరోజు పోలింగు

పాట్నా, ఫిబ్రవరి 22

పోలింగు మూడవరోజైన బిహార్ లో నేడు శాసనసభా నియోజకవర్గంలో మాత్రమే పోలింగ్ జరిగింది. 79,515 గురు ఓటర్లుగల యీ నియోజకవర్గం నుండి ప్రస్తుత సభ్యులు శ్రీ కేదార్ నారాయణ్ సింగ్ ఆజాద్‌తో సోషలిస్టు, స్వతంత్ర, జనసంఘం, ఇండిపెండెంటు అభ్యర్థులు పోటీచేశారు.

—

అంతరిక్షప్రయోగాలలో రష్యా- అమెరికాల సమష్టి కృషి

కృశ్చేవ్ సూచనకు కెన్నడి సుముఖత

వాషింగ్‌టన్, ఫిబ్ర 22

మానవుడు భూమండలము నధిగమించిన తర్వాత జాతీయ విభేదాలను విస్మరించాలని అమెరికా ప్రెసిడెంట్ కెన్నడి అన్నారు.

బహిరంగంగా అంతరిక్షప్రయోగాలకుపూని అమెరికా ప్రపంచదృష్టిలో పడిపోయింది అయినా విజయం పొందగలిగింది గ్లెన్ విజయయాత్రకు ఆయనను అభినందించుటకు యిదొక ముఖ్యకారణం.

రష్యా తాము జరుపు ప్రయోగాలను వీక్షించుటకుగూడ అమెరికా సరిశీలకుల ననుమతించాలని కెన్నడి సూచించారు. రెండు దేశాలమధ్య యీ విషయంలో సహకారం వీలైతే చర్చలద్వారా నిర్ణయంగైకొనాలని ఆయన అన్నారు. రష్యా అంతరిక్ష ప్రయోగాల అనంతరం వైద్యరంగానికి చెందిన అంశాలుకొన్ని అమెరికా పొందగలిగింది. కాని సాంకేతిక విషయాలేవీ తెలుసుకోలేదని ఆయన చెప్పారు.

అంతరిక్షప్రయోగాలను రష్యాతో కూడి జరుపుటకు అమెరికా కొన్ని ముఖ్యమయిన పథకాలను తయారు చేయుటకు నేడారంభించింది- కెన్నడి, కృశ్చేవ్‌కు ఒకలేఖ వ్రాస్తూ రెండు దేశాల ప్రతినిధులు త్వరలో సమావేశమై చర్చించాలని ఆశించారు-

కెన్నడి యీ రోజుగ్లెన్ పరివారంతో ఫ్లారిడాకు వెళ్లారు- రేపు గ్లెన్‌ను కలుసుకుంటారు- సోమవారం వాషింగ్టన్‌కు తిరిగివచ్చిన తర్వాత గ్లెన్‌ను సత్కరిస్తారు-

కృశ్చేవ్ నిన్న గ్లెన్ విజయాన్ని అభినందిస్తూ రష్యా- అమెరికాలు అంతరిక్ష అన్వేషణలో సహకారంతో పనిచేయాలని తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ఎన్నికఖర్చు లెక్కల సమర్పణ

హైద్రాబాదు, ఫిబ్ర 22

1951వసంవత్సరపు ప్రజాప్రాతినిధ్య చట్టం 78వ సెక్షనుక్రింద, దానిక్రింద రూపొందించిననియమావళిక్రింద ఎన్నికలో పోటీచేసే ప్రతి అభ్యర్థీ, ఆ ఎన్నికలో గెలుపొందిన అభ్యర్థి పేరును ప్రకటించిన తేదీనుంచి 30 రోజులలోపుగా తన ఎన్నికల ఖర్చుకు సంబంధించిన లెక్కలను రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. ఆ విధం

21 వ సంయుక్త వారము
సుబోధ్ ముఖర్జీ వారి
జంగ్లీ (ఈస్ట్‌మ్యాన్ కలర్)

తా॥ సమ్మీకపూర్, సైరాబాను, శశికళ, అనూప్‌కుమార్, లలితాపవార్, పాలెన్.
నిర్మాత, దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ
సంగీతం: శంకర్ జైకిషన్

దిల్‌షాద్ హైదరాబాద్ **అజంతా** సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 8-15, 6.30, 9-30
9వ వారం: ప్రకాష్- గుల్బర్గా
—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

6 వ సంయుక్త వారం
పద్మిని పిక్చర్స్‌వారి:
గాలిమేడలు
(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, దేవిక, ఎస్. వి. రంగారావు, జగ్గయ్య, రమణారెడ్డి, బాలసరస్వతి, నాగయ్య, రాజనాల, రమాదేవి, జయంతి, ఎమ్. వి. రాజమ్మ.
నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. పంతులు
సంగీతం: టి. జి. లింగప్ప
ప్రభాత్- హైదరాబాద్. **అలంకార్**- సికింద్రాబాద్.
ఆటలు: 3-00, 6-15, 9-30
రామా వరంగల్ మోహన్ నిజామాబాద్
—విజయ రిలీజ్.

6వ సంయుక్త వారం!
లైట్ ఆఫ్ ఏషియా ఫిల్మ్స్:
మాయ

తా: దేవానంద్, మాలా సిన్హా, జయంత్, లలితా పావర్, ముబారక్, ఆగ, సుందర్, హెలెన్.
ప్రఖ్యాత స్పానిష్ నృత్యకారిణి మరియా అంగీలిక
నిర్మాత, దర్శకుడు: డి. డి. కాశ్యప్.
సంగీతం: సలీల్ చౌదరి.
లిబర్టీ హైదరాబాద్. **ప్రకాష్** మంగళ్‌హాట్
మినర్వా సికింద్రాబాద్
అన్నిథియేటర్లలోను ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30
—రూపం పిక్చర్స్ విడుదల.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ
405.4 మీ (740 కిలోసై)
శనివారం ఫిబ్రవరి 24

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: (విజయవాడ నుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తెలుగు వార్తలు, 7-15 సంగీత శిక్షణ 7-30 విజయవాడ వలె, 8-00 అం-వా, 8.15 హిం-వా, 8.30 బృందగానం: భక్తి గీతాలు, నిలయ విద్వాంసులు 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, అందరం ఒక్కటే నాటిక రచన: పి.ఎస్.ఆర్. ఆంజనేయశాస్త్రి విజ్ఞానవీధి సినీగీతి 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1-30 లలిత సంగీత్: మల్లాది అన్నపూర్ణ 1-50 తెలుగు వార్తలు, 2-00 హైదరాబాద్ వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 బాలానందం చిన్నపిల్లల కార్యక్రమము 4-15 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 కన్నడ శ్రోతలకు 7-00 తెలుగు వార్తలు, 7-15 రవీంద్ర కౌర్ సౌందర్యబోధ ప్రసంగము (హిందీ), విష్ణుశాంత శాస్త్రి 7-30 ప్రసంగం [విజయవాడ నుండి రిలే) 7-45 ప్రసంగం(ఉర్దూ) మూలంటి.ఎల్. వెంకటరామయ్యర్ 7-50 విరామ సంగీతం 7-55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-00 ఆంగ్లంలో 8-15 వాద్యసంగీత్, 8-30 రేడియో వార్తాచిత్రం 8-40 విరామ సంగీతం 7-45 ప్రస్తుత విశేషాలు ప్రసంగం 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము అబ్దుల్ వహీద్‌ఖాన్, పన్నాలాల్ ఘోష్: వేణువు (ఢిల్లీనుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి
60.12 మీ(4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 [తరువాయి]
49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 వి. లక్ష్మి 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 వి. లక్ష్మి 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3 45 హైదరాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6.15 గ్రామస్థుల కార్యక్రమము, 7.00 తెలుగు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-40 ప్రాదేశిక సుగమ్‌సంగీత్ 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 నాటిక (విజయవాడ నుండి రిలే), 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ
357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని: దేవీస్తుతి 6-55 ప్రసార తరంగిణి, 7-00 తెలుగు, 7-15 సంగీత శిక్షణ 7-30 వి ఎల్. జానకిరామ్: వీణ 8-00 అం-వా, 8.15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 ఉన్నత పాఠశాలలకు, [హైదరాబాద్ నుండి రిలే], 12-10 కదంబం 12-30 కార్మికుల కార్యక్రమము, [హైదరాబాద్ నుండి రిలే], 1-00 "వనితావాణి" స్త్రీలకు 1-30 వి. ఎల్. జానకిరామ్: వీణ 1.50 తెలుగు, 2-00 బొమ్మరిల్లు 3 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7.30 గ్రంథాలయోద్యమ ప్రగతి ప్రసంగము, పాతూరి నాగభూషణం 7-40 వాద్యసంగీతం 7-45 భీమకవి నాటిక (హిందీ) రచన: ఎన్.సి. వరదాచార్యులు 8-00 ఆంగ్లములో చర్చ 8-15 ఫిల్మ్ సంగీతం 8-30 రేడియో వార్తాచిత్రం 8.40 విరామసంగీతం 8-45 హైదరాబాద్ వలె, 9-00 అం-వా, 9-15 పేటెంటు మందు నాటిక రచన: భమిడిపాటి రాధాకృష్ణ 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, అబ్దుల్ వహీద్‌ఖాన్, పన్నాలాల్ ఘోష్: వేణువు (ఢిల్లినుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

అమెరికాలో యువకులకు స్వేచ్ఛ
ఇండియా యువ ప్రతినిధి కోషి అభిప్రాయాలు

వాషింగ్‌టన్, ఫిబ్ర 22
న్యూయార్క్ హెరాల్డ్‌ట్రిబ్యూన్ పత్రిక ఏర్పాటుచేసిన 16 వ వార్షిక యువజనగోష్ఠిలోపాల్గొన్న ఇండియా ప్రతినిధి పి.కె. కోషి (త్రివేంద్రము) తాను చర్చించిన ఆసక్తికర విషయాలలో "అమెరికన్ యువజన స్వేచ్ఛ" కూడా ఒకటిగా ఎన్నుకున్నారు.

ఆ న్యూయార్క్ పత్రిక ఏర్పాటు చేసిన87 దేశాలప్రతినిధులగోష్ఠిలో అమెరికన్ జీవితాన్ని క్షుణ్ణంగా అర్థము చేసుకొని చక్కగా చర్చించిన వారిలో శ్రీ కోషి ఒకరు.

ఆయన వాషింగ్‌టన్ నగరములో హారంరోజులు ఉన్నప్పుడు జరిగిన ఒక ఇంటర్వ్యూలో అమెరికన్ జీవితంలో తనకుబాగా నచ్చిన వాటిని గురించి చెప్పారు.

ఆప్రతినిధులు అమెరికాలో 8 నెలల పాటు పర్యటించినప్పుడు అమెరికన్ కుటుంబాలతో కలిసి నివసిస్తూ దూర దూరంగాఉన్న మూడు కమ్యూనిటీలలోని పాఠశాలల్లో చదువుకొంటారు. ఆ కుటుంబాలలో ఇరవై సంవత్సరాల లోపు బాలుడుగానీ, బాలికగానీ. వారిని ప్రతి రోజూ సెకండరీ స్కూలుకు తీసుకుపోతుంటారు.

అమెరికాలో యువజనులకు గల స్వేచ్ఛ శ్రీ కోషికి యెంతోనచ్చింది. తాను పరిచయం చేసుకున్న అమెరికన్ యువజనులలో చాలమంది వారు హైస్కూళ్ళలో చదువుతుండగనే తమ జీవితపంథా ఏర్పరచుకుంటారనీ దానికి తగిన విషయాలనే యెనిక చేసుకుని శ్రద్ధగా చదువుకుంటారనీ, ఇండియా పాఠశాలల్లో అట్లాగాక అవసరమైన వాటికంటే అనేక విషయాలను చదవవలసివస్తున్నదనీ ఆయన చెప్పారు.

...—

హిందీ ప్రచారసభ సప్లిమెంటరీ పరీక్షరద్దు

హైదరాబాదు, ఫిబ్ర 22
1962 ఫిబ్రవరి హిందీ పరీక్షలనివ్వజాలని వారికొరకుసప్లిమెంటరీపరీక్షలు నిర్వహింపబడతాయని యింతకుముందు ప్రకటింపబడియుండెను. కాని అట్టి వారిసంఖ్య చాలాస్వల్పంగాయున్నందున ప్రత్యేకముగా వారి కొరకు పరీక్షల నిర్వహించుట ఖర్చుతో కూడిన పనిఅవుతుంది కనుక వేసవిలో సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహింపబడవు. 1962 ఆగస్టునే తిరిగి పరీక్షలుంటాయని ఫిబ్రవరి 62లో ఫీజుచెల్లించి యెన్నికల మూలాల పరీక్షనివ్వజాలని వారికప్పుడు వీలు కలిగించబడుతుందని హైదరాబాద్ హిందీ ప్రచారసభ రిజిస్ట్రార్ ఒక పత్రికా ప్రకటన చేశారు.

హిందీ టీచర్ ట్రెయినింగ్ ప్రాక్టికల్ పరీక్షమార్చి 29,30; థియరీ జూన్ 1 నుండి 5వరకునిర్వహింపబడునని కూడ వారుప్రకటించారు. ఫీజు దరఖాస్తు ఫారాలు మార్చి 10 వరకు చేరాల్సి వుంటుంది.

—

విదర్భ ప్రాంతంలో మరో 24 అసెంబ్లీ స్థానాలకు పోలింగు

బొంబాయి, ఫిబ్రవరి 22
మహారాష్ట్రములోనివిదర్భ ప్రాంత 8 జిల్లాలకుగాను 7జిల్లాలలో పోలింగ్ రెండవ రోజైన నేడు 4పార్లమెంటు, 24 శాసనసభా స్థానాలకు పోలింగు జరిగింది.

చాందాజిల్లా 9నియోజకవర్గాలకు గాను ఐదింటిలో మంగళవారము పోల్ జరిగింది విదర్భలోని మిగత 38 శాసనసభ, 6 పార్లమెంటు నియోజక వర్గాల్లో ఆదివారము పోలింగు జరుగుతుంది.

నేడు పోల్ జరిగిన 4పార్లమెంటరీ నియోజక వర్గాలందు మూటిలో కిరికమల్ నారాయణ్ బజాజ్‌తోసహా శేగురు ప్రస్తుత సభ్యులు పోటీచేశారు. రెండు రిజర్వు నియోజక వర్గాలలో కాంగ్రెసుకు ముగ్గురేసి పోటీచేశారు.

శ్రీయుతులు ఎస్. కె. వాంఖేటీ (రాష్ట్ర ఆర్థిక మంత్రి) ఉపమంత్రి నరేంద్ర టిక్కే నేడు పోల్ జరిగిన శాసనసభా నియోజక వర్గాలలోపోటీలోనున్న ప్రముఖులు. పై 24అసెంబ్లీ స్థానాలకు 150 మంది, 4 పార్లమెంటు స్థానాలకు 7 గురు పోటీ చేశారు.

.....

అల్జీరియాపై కుదిరిన ఒప్పందం
ఫ్రెంచి ప్రభుత్వ ధ్రువీకరణ

ప్యారిస్, ఫిబ్రవరి 22
గతవారం రహస్య సమావేశాన్ని జరిపి అల్జీరియా జాతీయ వాదులతో కుదుర్చుకున్న యుద్ధవిరమణ మరియు రాజకీయ ఒప్పందాన్ని ఫ్రెంచి ప్రభుత్వము నేడు ఆమోదించింది ఇక ఈ ఒప్పందాన్ని రేపు ట్రిపోలిలో సమావేశము కానున్న అల్జీరియా తాత్కాలిక జాతీయ పార్లమెంటు ధ్రువీకరించాల్సి ఉన్నది.

ఇంగ్లీషు టైపురైటింగు పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఫిబ్ర 22
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖాధ్వర్యమున గత అక్టోబర్ లో హైదరాబాదు కేంద్రంలో నిర్వహించబడిన టైపురైటింగ్ పరీక్షా ఫలితాలు దిగువనీయబడినవి

హైదరాబాదు కేంద్రం
లోవర్ గ్రేడ్ రెండవశ్రేణి

3607 8 9 12 13 17 19
22 23 24 37 39 40 44 46
48 50 53 55 57 58 61 62
65 66 67 69 70 80 84 85
87 91 3701 48 52 53 61
64 66 67 74 75 77 78 79 80
81 82 84 87 88 89 92 93 95
99 3800 2 3 4 9 10 13 72
76 81 82 87 88 91 94 99
3901 5 6 16 22 25 34 35
69 74 77 84 87 88 90 91
94 96 4010 14 18 20 24
25 26 28 30 31 32 34 66
68 69 77 78 82 83 85 86
91 96 99 4103 20 23 29
32 33 35 40 42 45 47 54
55 68 71 73 75 77 79 80
4206 8 16 17 20 22 24
29 31 33 52 60 61 62 71
81 83 84 85 86 87 89 90
4301 2 9 10 11 12 13 14
15 18 19 20 21 23 24 25
26 27 28 69 76 77 81 82
83 84 85 88 93 94 95
4409 10 12 13 14 18 19
28 29 34 36 38 40 44 46
47 60 63 73 75 77 78 96
97 99 4509 15 19 20 24
26 29 47 48 52 53 55 63
68 71 78 79 80 81 82 87
88 89 90 92 93 94 95 96
97 4607 10 12 13 16 17
18 19 24 25 27 28 29 37
39 48 50 51-ఎ 4786 87
90 91.

4495 ఫలితం తర్వాత ప్రకటింపబడును.

హయ్యర్ గ్రేడ్
ద్వితీయశ్రేణి

3710 11 12 14 3819 20
21 23 24 25 26 32 35 36
45 3942 45 85 98 4003
42 43 44 50 52 4111 12
13 57 58 59 93 4234 39
40 44 93 94 95 4329 31
37 39 45 46 47 48 50 51 52
53 55 56 58 4401 26 65
81 4504 33 56 4600 2
3 4 21 53 54 57 61 64 66
67 68 72 73 77 78 89
93 96 4700 11 47 48 49.

—.

రాజస్థాన్‌లో మూడవ పోలింగు
దిన విశేషాలు

జైపూర్, ఫిబ్రవరి 22
రాజస్థాన్‌లోగల 21 జిల్లాలలోని కొన్నిపోలింగు కేంద్రాలలో మూడవ దిన పోలింగు చాలా ఉద్భుతముగా సాగినట్టు 80 నుండి 90 శాతము వరకు ఓట్లు పోలయినట్లు తెలుస్తున్నది. రాష్ట్రములోని 10 మిలియన్ల ఓటర్లలో 3వ వంతు ఓటర్లు, 45 అసెంబ్లీ స్థానాలకు, పూర్తిగాను 27 అసెంబ్లీ స్థానాలకు పాక్షికముగాను తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఇక్కడి 22 పార్లమెంటు నియోజకవర్గాలకుగాను 20 పార్లమెంటు నియోజకవర్గాలలో ఈ అసెంబ్లీ నియోజక వర్గాలు చేరియున్నవి.

నిన్న జరిగిన పోలింగుకు సంబంధించినంతవరకు 1957లో జరిగిన ఎన్నికలకన్న తీవ్రముగా సాగినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కేంద్రమువారు అభిప్రాయపడినారు. కీలకపోటీ స్థానాలలో చాలావరకు అసెంబ్లీ మరియు లోకసభనియోజకవర్గాలందు ప్రశాంత వాతావరణములో పోలింగు జరిగింది. ఒక్కఉదయపూర్ లో మాత్రం ఒకరిని కస్టడీలోకి తీసుకున్నట్లు తెలుస్తున్నది.

—...

మైసూర్‌లో మరో 64 అసెంబ్లీ స్థానాలకు పోలింగుపూర్తి

బెంగుళూర్, ఫిబ్రవరి 22
64 శాసనసభా స్థానాలకు నేడు మైసూర్ రాష్ట్రంలో పోలింగ్ పూర్తి అయింది. 8 పార్లమెంటు నియోజక వర్గాలలో గూడ పాక్షికంగా పోలింగు జరిగింది.

అన్నినియోజకవర్గాలలో పోలింగ్ శాంతియుతంగా, క్రమంగా జరిగినట్లు యిచటికి వార్తలందాయి. నేడు పోల్ జరిగిన నియోజకవర్గాల ఓటర్ల సంఖ్య 3.5 మిలియన్‌లు. రాష్ట్ర ముఖ్యమంత్రి బి. డి జట్టి, మరో ఆరుగురు మంత్రులు, శాసన సభాధ్యక్షులు 197 గురు పోటీదార్లలో నున్నారు.

పార్లమెంటుకు పోటీచేసిన 27గురిలో కేంద్రమంత్రి శ్రీ కె. సి. రెడ్డి, పార్లమెంటు అంచనాల కమిటీ అధ్యక్షులు శ్రీ హెచ్. సి. దాసప్ప ఉన్నారు.

అష్టగ్రహకూట శాంతి మహాయజ్ఞం
పాల్గొన్న పూజారులకు పరిహార మీయనందుకు పండితుల నిరాహారదీక్ష

సిలిగురి (ఉత్తర బెంగాల్), ఫిబ్ర 22
ఫిబ్రవరి మొదటి వారంలో జరిగిన అష్టగ్రహకూటమి దుష్పరిణామాల నివారణార్థం జరిపిన మహాయజ్ఞానికి నియోగించిన 810 పూజారులు పరిహారమీయనందుకు నిరసన తెలుపుతు 9 గురు సంస్కృత పండితులు నిన్న నిరాహారదీక్ష వహించారు.

అష్టగ్రహ కూటమివల్ల దుష్పరిణామాలేవీ జరుగలేదని పరిహారము ఇచ్చుటకు నిరాకరించిన యజ్ఞ నిర్వాహక ముఖ్యుని పూజారులు మొన్న గాంధీ ఒకగదిలో నిర్బంధించారట. నిన్నఉదయం పోలీసు కల్పించుకొని ఆయనను విడిపించింది 800 మంది పూజారులకు దాదాపు ఒకలక్ష రూపాయల పరిహారమీయాల్సి వుందట.

...—

అవినీతికి పాల్పడిన ఉద్యోగులకు శిక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 23
గత సెప్టెంబర్ 8 వ తేదీతో అంతమైన మూడు నెలలలో అవినీతి చర్యలకు దిగిన ఈ క్రింది ప్రభుత్వోద్యోగులకు శిక్షలు విధించారు

అవినీతి చర్యలకు పాల్పడి, సక్రమంగా ప్రవర్తించక తన అధికారాన్ని దుర్వినియోగం చేసినందుకు ఒక ప్రాంతీయ రవాణా అధికారిని ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేశారు. అవినీతికరంగా ప్రవర్తించిన ఇద్దరుతాసీల్దార్లనుకూడా ఉద్యోగాలనుంచి బర్తరఫ్ చేశారు. తన అధికారాన్ని దుర్వినియోగం చేసినందుకు ఒక తాసీల్దారును నాయబ్ తాసీల్దారుగా వోదానుతగ్గించడమేగాక మూడేళ్ళ వరకు ప్రమోషన్లను బర్తరఫ్ చేశారు.

ఇద్దరు గెజిటెడు ఉద్యోగులు లంచాలు తీసుకొంటుండగా, అవినీతి నిరోధక శాఖోద్యోగులు వారిని పట్టుకుని విచారణకయి సస్పెన్షన్‌లో వుంచారు-ఇలాగే లంచాలు పుచ్చుకున్న ఒకసబ్-రిజిస్ట్రారు,జిల్లాపరిషత్ లోని ఒక శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఒక ప్రొహిబిషన్ సబ్. ఇన్‌స్పెక్టరు, ఒక ఎక్సైజు సబ్ ఇన్‌స్పెక్టరు, ప్రభుత్వ కార్యాలయములో ఒక లోయర్ డివిజను గుమస్తా, ఒక టౌన్ ప్లానింగ్ అధికారును కూడా విచారణకయి సస్పెన్షన్‌లోవుంచారు-ఒక పురపాలక సంఘ కార్యాలయములో పనిచేస్తున్న లోయర్ డివిజన్ గుమస్తాను అవినీతి నిరోధక శాఖవారు వ్యూహం పన్ని బంధించారు-పబ్లిక్ వర్క్స్ శాఖలో తాత్కాలికమేస్త్రీగా పనిచేస్తున్న ఒకనిని అవినీతి నిరోధక శాఖవారు పట్టుకొనడముతో ఆతనిని ఉద్యోగము నుంచి తొలగించారు.

——

భోపాల్ భారీవిద్యుత్ కర్మాగారం
కార్మికుల సమ్మె పరిస్థితి

భోపాల్, ఫిబ్రవరి 22
భోపాల్‌కు సమీపములోని విజ్లానీలో ఉన్న కేంద్ర ప్రభుత్వ భారీ విద్యుత్ యంత్ర పరికరాల కర్మాగారములో సమ్మె జరుగుతూ ఉండబట్టి నేటికి పదిరోజులు. ఫిబ్రవరి 14వ తేదీన కార్మిక న్యాయస్థానము ఇచ్చిన ఇంజక్షన్ దృష్ట్యా ఈసమ్మెను ఆపవలసిందిగా అధికారులు విజ్ఞప్తి చేశారు.

సమ్మెను ఇంకా కొనసాగించిన వారు మధ్యప్రదేశ్ పారిశ్రామిక సంబంధ చట్టాన్ని వ్యతిరేకించిన వారవుతారని వీరు చేసిన ప్రకటనలో పేర్కొనబడినది ప్రస్తుతము 6 వేల 8 వందల ఉద్యోగస్థులు సమ్మె మానిడ్యూటీలోచేరి ఉత్పత్తి పనులను నిర్వహిస్తున్నట్లుకూడా పేర్కొనబడినది.

వీరి సమ్మెవల్ల కర్మాగారము ఉత్పత్తి ప్రతి దినము ఒకటిన్నర లక్షల చొప్పున నష్టమైనట్లు కర్మాగార ప్రతినిధి ఒకరు తెలియ జేశారు.

—...

యు. పి. లో కొన్ని నియోజకవర్గాలలో భారీ పోలింగు
పోలింగ్ రెండవ రోజు ప్రశాంతంగా ముగిసిన వైనం

లక్నో, ఫిబ్రవరి 22
నిన్న ఉత్తర ప్రదేశ్ లోని 67 పార్లమెంటరీ నియోజకవర్గాలలోగల 109 అసెంబ్లీ నియోజక వర్గాలలో పాక్షికముగా పోలింగ్ జరిగింది. పోలింగ్ జరిగిన నియోజకవర్గాలలో ప్రధాని నెహ్రూ పార్లమెంటరీ నియోజక వర్గము కలదు తూర్పు యు పి లోని బలరామ్‌పూర్ నియోజకవర్గంలోతప్ప అంతటా ప్రశాంతంగాపోలింగ్ జరిగింది

కొన్నినియోజకవర్గాలలోపోలింగ్ భారీగానే జరిగినటుల వర్తమానము అందింది. బనారస్ జిల్లాలోని నాల్గు నియోజక వర్గాలలో 70 నుండి 80 శాతము ఓట్లు పోలయినవి. ఫతేగర్ జిల్లాలో 40 నుండి 60 శాతము ఓట్లు పోలయినవి.

వార్తా ప్రసార సాధనాల విస్తరణలో ప్రభుత్వ పాత్ర
యునైటెడ్ నేషన్సు గోష్ఠి చర్చ

న్యూఢిల్లి ఫిబ్ర 22
వార్తా స్వాతంత్ర్యం పై యునైటెడు నేషన్సుగోష్ఠి రెండవ రోజు సమావేశంలో నిన్న వార్తా స్వాతంత్ర్య రక్షణను గురించి ప్రతినిధులు ప్రసంగించారు. ఉపాధ్యక్షుడు శ్రీ మింటారో ఫుకుషిమా దీనికి అధ్యక్షతవహించారు.

డాక్టర్ ఎ అప్పాదొరై (ఇండియా) మాట్లాడుతూ చిన్న తరహా పత్రికలకు ఏదో ఒకరకం సబ్సిడీ యివ్వాలనీ. అట్టిపత్రికలకు సహాయపడడానికి యీ గోష్ఠి మార్గాన్వేషణ చేయాలన్నారు. ఆధునికపత్రికలలో చాలభాగంఉన్నత వర్గాలవారి అభిప్రాయాలనే వ్యక్తం చేస్తున్నాయనీ. గ్రామ ప్రాంతాలలోని ప్రజాసామాన్యంయొక్క వాణిని సైతం వ్యక్తంచేసి ప్రజాస్వామ్యాన్ని మరింత సమగ్రం చేయాలనీ కూడా ఆయన చెప్పారు.

శ్రీ నటరాజన్ (ఇండియా) మాట్లాడుతూ వార్తా పత్రికలు ఒక అంతర్జాతీయ ఏజెన్సీనిసెలకొల్పాలని ఈనాడు అంతర్జాతీయవార్తలుకూడా పూర్తిగా పత్రికలలో రావడంలేదనీ. సామాన్య ప్రజల అభిప్రాయాలు పత్రికలలో వ్యక్తము కావడము లేదనీ, పత్రికలు తమకు కూడా సేవ చేయాలని కోరే హక్కు సామాన్య ప్రజలకు కలదనీ అన్నారు.

శ్రీ ఎ. వి. నాయర్ [ఇండియా] మాట్లాడుతూ వార్తా స్వాతంత్ర్యము అన్నదిఅనిర్వచనీయమైనదనీ, వార్తలు యిచ్చే వర్గాలు నిజాయితీగలవైవుండాలనీ, భారతదేశ పత్రికలు అంతర్జాతీయ వార్తలపట్ల విశాలదృష్టిని కలిగి వున్నాయనీ, భారతదేశంలోని విదేశ వార్తాసంస్థలు జాతీయ వార్తా సంస్థల ద్వారానే వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ. భారతదేశములోని దేశప్రజ అందరికీ వార్తలుఅందచేయాలంటే ప్రాంతీయ వార్తా సంస్థలను నెలకొల్పి, న్యూస్ ప్రింటు అవసరాలను, యంత్రాల అవసరాలను ప్రభుత్వం తక్షణమేసరిశీలించాలనీఅన్నారు. జిల్లా ప్రాంతాలలో పత్రికలు ఎక్కువ కావాలన్నారు.

శ్రీ యం. కె రోషన్ (అఫ్గనిస్థాన్) మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వార్తలు అందచేయడానికి పైత్రేటు సంస్థలు లాభసాటిగా పని చేసేందుకు ఆర్థిక వ్యవస్థ పెంపొందేవరకూ ప్రభుత్వ జోక్యం తప్పనిసరి అన్నారు.

ఫిలిప్పీన్సు ప్రతినిధి శ్రీ కార్మిలినో అల్వెండియా మాట్లాడుతూ వెనకబడ్డ దేశాలకు సహాయం జరగాలనీ, యునైటెడ్ నేషన్సునుంచి ఆసహాయం లభిస్తే మంచిదనీ, బలవంతమయిన దేశాలు బడుగు దేశాలను కీలుబొమ్మలుగా వినియోగించరాదనీ అన్నారు.

మంగోలియా ప్రతినిధి శ్రీ మహమ్మద్ నెఫీ జాతీయ ప్రభుత్వాలు చిన్న పత్రికలకు సబ్సిడీలు యివ్వడము గూర్చి ప్రస్తావిస్తూ, కొన్ని విదేశప్రభుత్వాలు పరాయి దేశాలలోని పత్రికలకు సబ్సిడీలు యివ్వడం జరుగుతున్నదనీ, ఆ పద్ధతి వాంఛనీయమా కాదా అన్న విషయం ఈగోష్ఠి చర్చించాలన్నారు.

సాధారణ ఆర్థికాభివృద్ధి కృషిలో భాగంగా వార్తా ప్రసార సాధనాల విస్తరణ రంగంలో ప్రభుత్వం వహించే పాత్ర చర్చనీయాంశమనీ, యే యే సాధనాలను ని ప్రాధాన్యక్రమములో అభివృద్ధి చేయాలి. న్యూస్ ప్రింటు ఉత్పత్తి, టెలికమ్యూనికేషన్ విస్తరణ చవుక రేడియో సెట్లు కియారీ మొదలయినవాటి విషయములో యెట్టిసహాయం అవసరమవుతుందో పరిశీలించవలసి వుందని భారత ప్రతినిధివర్గ సభ్యులు, శ్రీ కె సి. మాథుర్ అన్నారు. వనరులను గురించి అనేక ప్రభుత్వం ఎంత సహాయము చేయాలి, పైత్రేటు రంగం సహాయం యెంత వరకూ స్వీకరించాలి అన్న విషయాలనూ, యీ ప్రాంతంలోని దేశాలలో వార్తా సాధనాల అభివృద్ధికి ఒక స్వతంత్ర మండలి నెలకొల్పవలసినఅవశ్యకతనుగురించి పరిశీలించాలనిఆయన అన్నారు. వార్తా సాధనాల ద్వారా పరస్పర సామరస్యాన్ని పెంపొందించడంలో ప్రభుత్వాలు పరస్పరం సహకరించుకోవాలని కూడా శ్రీ మాథుర్ అన్నారు

రెండు రకాల యిబ్బందుల వల్ల, న్యూస్‌ప్రింటునూ ముద్రణయంత్రాలనూ దిగుమతి చేసుకునేందుకు విదేశ మారక ద్రవ్యం కొరతగా వుండడము కొత్త పత్రికలు యేర్పడడం, పాత పత్రికల విస్తరణలపై ప్రభుత్వము విధించిన నిర్బంధాలూ - వీటివల్ల భారతదేశంలో పత్రికల విస్తరణ ఆగిపోయిందనీ, ప్రజాభిప్రాయాన్ని తీర్చి దిద్దడంలో ప్రభుత్వాలు పత్రికలపయి అంతగా ఆధారపడడంలేదనీ భారత ప్రతినిధి శ్రీదుర్గాదాస్ యూగోస్లోలో చెప్పారు. అందుకు ఇతర సాధనాల హక్కుల ప్రణాళిక, యునైటెడు నేషన్సు ప్రణాళికలలో తగిన ప్రాధాన్యత యివ్వడం, శ్రీ పురుషోత్తమ గౌరవం, శ్రీ పురుషోత్తమ గౌరవాల పట్ల మనకు దృఢవిశ్వాసముందని

వార్తా సాధనాతంత్రం సమాచార సేకరణ, ప్రజాభిప్రాయానికి విన్నముకానటువంటి వార్తలను ప్రసారము చేయడము ప్రాథమిక హక్కులలో ఒకటని శ్రీ సేన్ తెలిపారు.

ఆచరణలో ప్రజాస్వామ్యం

"మనము యిప్పుడు జరగబు ఎనిమిదల మధ్యలో ప్రజాస్వామ్యము వార్తాపత్రికల పాఠకులకు, చర్చలకు గురించి తెలుసుకుంటున్న వారికి ప్రజాస్వామ్యం ఆచరణలో యేవిధంగావుంటే వ్యక్తమౌతుంది. ప్రజలుసవాళ్లుప్రతిసవాళ్ళు చేస్తున్నారు. ఈ విపరీత ధోరణులు విపరీత ప్రవర్తనకు దారితీస్తున్నాయని అనుకుంటాము. హింసాత్మకమయిన చర్యలు, సంఘటనలు జరగడం చూస్తున్నాము. అయినప్పటికీ ప్రజాస్వామ్యం ఈ దేశంలో వర్ధిల్లడానికి తగిన అవకాశం వున్నది సుమారు 210 మిలియన్‌ల మంది ఓటర్లు - వారిలో దాదాపు సగం మంది స్త్రీలు - తమ ఇంగిత జ్ఞానాన్ని వుపయోగించి ప్రవర్తిస్తున్నారు. జాతీయ శ్రేయస్సు పేరుతో అభ్యర్థులు ఓట్లు యివ్వుమని వారిని అర్థిస్తున్నారు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించినప్పుడు దానినిదుర్వినియోగం చేస్తారన్న సందర్భానికి కూడా సిద్ధపడి వుంచాలి.

అమెరికా సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఒకరు, సెన్సారు షిప్పు నిబంధనలు, యితర ఆంక్షలూ విధించినప్పటికీ, సినిమాహాలులో ఒక వ్యక్తి లేచి "అగ్నిప్రమాదం" అని కేకలు వేసినగిలభాకలిగించకుండా నిరోధించ లేవు. నేర మనస్తత్వంగలవారు సంఘ విద్రోహులు వుండనే వుంటారు అంతమాత్రంచేత స్వాతంత్ర్యాన్ని ఉపసంహరించడం తగదు.

మతం నాశనమైపోతోందనీ, ఫాసిజం అడుగు పెట్టిందనీ కమ్యూనిజం వేళ్ళు పాతుకున్నదన్న నినాదాలు మనం యెన్నికల సందర్భంలో వింటూన్నాము. మనమేధాశక్తి, భావనాశక్తులను వుపయోగించి తగిన నిర్ణయాలు చేయాలి. వ్యక్తి స్వాతంత్ర్యాన్ని, సాంఘిక న్యాయాన్ని

(చివరపేజి చూడుడు)

4 వ వారము
నేటి నుండి 24, 25 వరకు
ఉ॥ 11-00 గం॥
ప్రత్యేక ఆటలు:
ఏ. వి. ఎమ్స్:
భూకైలాస్
(తెలుగు)
తా: ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, జమున, ఇ. వి. సరోజ.
ప్రభాత్ - హైదరాబాద్ (Bahar)

ప్రకటన
ఉస్మానియావిశ్వవిద్యాలయమునందున్న డైరీఫారమునకు, పశువైద్య కళాశాల కోళ్ల ఫారముకు, దానా

నేడే 12-30 గం॥ విడుదల.

సూపర్ పిక్చర్స్ వారి

ఉమర్ ఖైద్

తా॥ హెలెన్, షేక్ ముక్తార్, హీరాలాల్, సుధీర్, సులోచన, నజీమా.

నిర్మాత దర్శకులు: అస్వీఇరాని సంగీతం: ఎక్ బాల్ ఖురేషి (హైదరాబాద్)

జమ్రుద్ మహల్

హైదరాబాద్

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30; 3-30; 6-30; 9-30 గం॥

1-3-62 (గురువారం) గొప్ప విడుదల

రాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్ వారి

ఖైదీ కన్నయ్య

తా॥ శాంతారావు, రాజసులోచన, గుమ్మడి, రాజనాల, గిరిజ, సంధ్య, రేలంగి.

దర్శకత్వం: విఠలాచార్య

ఒకే పర్యాయము:

సాగర్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

—ఈస్టు ఇండియా రిలీజ్.

నేటినుండి సంయుక్తముగా 10 వ వారం

రహత్ మహల్ (ముషీరాబాద్) & రీగల్ టాకీస్ (ఖైరతాబాద్)

శుక్ర, శని, ఆదివారాలు రోజూ 3 ఆటలు
పగలు 2-30 గం; రాత్రి 6-00; 9-30 గం.

సాహసోపేత స్వాతంత్ర్య సమర గాథ
ప్రథమంగా తెలుగు తెరపై చూచే సదవకాశం.

జగ్గయ్య సమర్పించు జాగృతిచిత్ర వారి

పదండి ముందుకు

దర్శకుడ
వి మధుసూదన్ రావు.

-: నటీనటులు :-

* జమున,
* జగ్గయ్య,
* గుమ్మడి,
* జి. వరలక్ష్మి,
* హేమలత,
* మాస్టర్ సురేష్ మొ॥

—వాణి రిలీజ్.

(8వ పేజీ తరువాయి)

రక్షించడానికి ప్రజాస్వామిక వ్యవస్థ ద్వారా కృషిజరుగుతున్నది. ఈనాడు జరుగుతున్న ఎన్నికలు మన దేశంలో ప్రజాస్వామ్యం యొక్క భవిష్యత్తుపట్ల ఆశను కలిగిస్తున్నాయి.

భావ స్వాతంత్ర్యం, వాక్స్వాతంత్ర్యం, వార్తా స్వాతంత్ర్యాలకురక్షణ కల్పించాలి ఆంక్షలులేని స్వాతంత్ర్యం అంత మంచిది కాదు. పూర్తి సెన్సారు మిప్పుకూడా అంత మంచిది కాదు. ఈ రెండింటికీ మధ్యే మార్గము కావాలి. పత్రికా రచయితలు, ప్రచారకులు, తమపై కొంత కట్టుబాటు విధించుకుంటే యీ మధ్యేమార్గం సాధ్యమౌతుంది. ఈ శతాబ్దం మొదటి 14 సంవత్సరాలూ ప్రపంచ భవిష్యత్తు పట్ల, మానవుడి భవిష్యత్తు పట్ల సంపూర్ణ విశ్వాసంతో గడిచింది. ప్రపంచయుద్ధం వచ్చి ఆశలను నిరాశలు చేసింది. ప్రపంచ ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి జరిగిన యుద్ధం నియంతృత్వానికి దారితీసింది. తర్వాత నావా రాజ్యసమితి నెలకొల్పారు. రెండవ ప్రపంచయుద్ధం వచ్చింది. జపానులో అటంబాంబు ప్రయోగించారు. మానవుడి మనుగడకు మళ్ళీ క్రొత్త ప్రమాదం వచ్చింది.

ప్రభుత్వాలేమిటి ఆ సలు? ప్రజలంతా తమ హక్కులను గుర్తించి "ఇది ఇలా జరగకూడదంటే" ప్రభుత్వాలేమి చేయగలవు? ప్రభుత్వాలే ప్రజలకు అన్నిరకాలభావాలనూ ఉపదేశిస్తాయి. అమెరికా పౌరులకు రష్యాప్రజలకూ వైరం ఏముంది? ఏమీ లేదు. ప్రభుత్వాలే పరస్పరం దెబ్బలాడుకుంటున్నాయి. ప్రజలు తమ హక్కులను విని యోగిస్తూ, "మనమంతా కలిసివుండాలని" చెప్పగలిగితే, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన రంగాలలో సాధించిన ప్రగతి ఏ ఒక్క జాతికో గాక, సర్వజాతులకూ, సర్వ ప్రజలకూ వరప్రసాదమై ప్రపంచ కళ్యాణానికి దోహదం కూర్చుతుంది. ప్రపంచ చరిత్రలో ఒక మాతనాధ్యాయం ప్రారంభమవుతుంది.

వార్తా స్వాతంత్ర్యం

వార్తాస్వాతంత్ర్యం అత్యవసరమే. జాతి, కుల, మత మొదలైన భేదాలతో ప్రమేయం లేక పత్రికలూ, రేడియో, టెలివిజను ప్రజలకు సేవ చేస్తున్నాయి. ప్రపంచ దేశాలను మరింత సన్నిహితం చేస్తున్నాయి. ఎప్పుడైనా ప్రపంచంలో ఏకైకసమాజ స్థాపన కృషి సాగిందంటే, అది యీ యుగంలోనే. రాజకీయంగా ప్రపంచ సమైక్యతకు నాంది ప్రపంచ దేశాల ప్రజల భావసమైక్యత. అట్టి భావసమైక్యతను సాధించడం ముఖ్యం.

చరిత్రలో మనం నేరస్థుల క్రింద జమకట్టబడకూడదు. ఎన్నోగొప్ప అవకాశాలుగలిగి, వాటిని దుర్వినియోగపరిచి, ప్రపంచ వినాశనానికి కారకులు యీ తరం వారు అని పేరు రాకూడదు. "ఈప్రపంచం మా అందరిదీ!" అందరూ, అన్ని దేశాల ప్రజలూ స్నేహ, సామరస్య భావాలతో మెలగాలి "అని ప్రపంచ పౌరులందరూ ఎలుగెత్తి చాటిచెప్పాలి అదే మనందరి నేటికర్తవ్యం. దేశంలోనూ, బయటా వార్తా స్వాతంత్ర్యం సరిగా వినియోగించబడాలంటే యిది అవసరం. ఈ లక్ష్యసాధనకు మనమంతా కృషిచేద్దాం. పత్రికా రచయితలకు ఒక రచనా నియమావళిని రూపొందించేందుకు జరిగిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఎందుకనీ? పత్రికా రచయితలు ఆత్మప్రబోధాన్ని వినకపోవడం, ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో వుంచుకోకపోవడమే యిందుకు కారణము. పత్రికలకేమి, రేడియోకేమి, ఉపన్యాసకులకేమి యివే గీటురాళ్ళు కావాలి."

.....

బలరాంపూర్ లో 17గురి అరెస్టు

లక్నో, ఫిబ్ర 22

బలరాంపూర్ సంఘర్షణల సందర్భంగా 17గురు అరెస్టు చేయబడ్డారు. సంఘర్షణలకై అరెస్టయిన వారు వీరిలో నల్గురున్నారు. మిగిలిన వారు కర్ఫ్యూను ఉల్లంఘించగా అరెస్టయ్యారు.

గౌడ మఠంలో మహారుద్రయాగం

హైదరాబాదు, ఫిబ్రవరి 22

రహీంపూరా పాతవారధి వద్ద వీరశైవలింగాయత్ గౌడ మఠములో ది॥ 14 ఫిబ్రవరి 62 నుంచి 26 ఫిబ్రవరి సోమవారము వరకు మహారుద్రయాగము దంపతుల యుక్తముగా సప్తాహం, మహారుద్రాభిషేకము శ్రీ శ్రీ కోడంగల్ విరూపాక్షప్ప మహాస్వాముల వారి అధ్యక్షతన జరుపబడుచున్నది.

కార్యక్రమ వివరాలు: ఉదయము 6నుండి 8గంటల వరకు మహారుద్రాభిషేకం, 8నుండి 12గంటల వరకు మహా హారుద్రయాగ స్వాహా కారములు, మసాయంత్రము 5నుండి 7 గంటల వరకు యాగక్రతవులు. 8నుండి హరికథలు వేదోక్తమైన మంత్రోపదేశములు 24 గంటలు సప్తాహ భజనలు జరుగును. ది॥ 26 ఫిబ్రవరి సోమవారము ఊరేగింపు పాతవారధి నుంచి బేగంబజారు, ఉస్మాన్‌గంజ్ మోజంజాహి మార్కెటు, సుల్తాన్‌బజార్, గౌలిగూడ, కొత్తవారధి, ఫత్తర్‌గట్టి, చార్మినారు నుంచి పాతవారధికి చేరగలదు. ముక్తుకుంటాలో అవభృధ స్నానములు జరుగును.

—

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారిచంద్రయ్య
ఫోన్ నెం. 4890.

హైద్రాబాదు, ఫిబ్రవరి 22

బంగారం 10 గ్రాం	122-75
ఆర్నోక్ చిప్ ,,	123-00
నవరను	97-00
వెండి (1కిలోగ్రాం)	215-00
వెండి చిల్లర	2-18

సెంట్రల్ రైల్వే

నోటీసు

సికింద్రాబాద్ గుడ్స్ షెడ్ వద్ద 25-2-1962 (ఆదివారము) ఉ॥ 10-00 గంటలకు నియమింపబడిన విడుదల కాని వస్తువుల వేలము 18-2-62 (ఆదివారము) ఉ॥ 10-00 గంటలకు జరుపబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

1962 సం॥ ఏప్రిల్ 1వ తేదీ నుండి రెండు సంవత్సరముల కాలము వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద సైకిల్ స్టాండు నడుపుటకుగాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను డివిజనల్ సూపరింటెండెంట్, (కమర్షియల్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ వారిపేర తిరుగు రసీదుగల రిజిస్టర్డు పోస్టుద్వారా పంపవలెను మరియు కవరుమీద "వరంగల్ స్టేషన్ వద్ద సైకిల్ స్టాండు కొరకు టెండరు" అని వ్రాసి, సీలుచేసి పై వారి కార్యాలయమునకు 8-3-1962 తేదీ నాటికిగాని లేక అంతకు అందుగాని అందునట్లు పంపవలెను.

టెండర్లు 5-3-1962 తేదీ సా॥ 3-00 గం. సికింద్రాబాద్ లోని డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ వారి కార్యాలయములో తెరువబడును.

పూర్తి వివరముల కొరకు వరంగల్ స్టేషన్ మాస్టర్‌ను గాని లేక డివిజనల్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారితోగాని సంప్రదించవలెను.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

కాజీపేట రైల్వే స్టేషన్‌లో 1-3-1962 నుండి రెండేళ్ళపాటు సైకిల్ స్టాండును నడుపడానికి టెండర్లు కోరబడుతున్నాయి రిజిస్టర్డ్ పోస్టు (అకౌంట్స్ ఆఫీసర్)లో టెండర్లను సీలుచేసి కవరుపై "కాజీపేటలో సైకిల్ స్టాండ్ కంట్రాక్టుకొరకు టెండరు" అని వ్రాసి సికింద్రాబాద్ లోని సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) కు 8-3-1962 లోగా అందేట్లు పంపాలి. 5-3-62న సికింద్రాబాద్ లోని డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు టెండర్లు విప్పుతారు.

పూర్తి వివరాలకు దయచేసి కాజీపేట స్టేషన్ మాస్టర్నిగాని, సికింద్రాబాద్ లోని సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్‌ను గాని సంప్రదించండి.

రేపే ఉ॥ 8-15 గం॥ ప్రారంభం

లేడీస్ ఎంపోరియం

4-5-701, సుల్తాన్‌బజార్ క్రాస్, హైదరాబాద్.

నవీనభారత నారీమణులకు కొనుగోలు కేంద్రం.
నావెల్‌టీస్, బహుమతి వస్తువులు, కట్లరీ, టాయ్‌లెట్ వస్తువులు.
స్నేహితులు, పోషకులు, వ్యాపారస్తులు
ఈ సందర్భమున దర్శించవలసినదిగా ఆహ్వానించుచున్నాము

[A. A.]

18 వ సంయుక్త వారం

నేడే చూడండి!



నిర్మాత: డి. మధుసూదనరావు బి. ఎ.

దీపక్ మహల్ హైదరాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం.

—నవయుగ రిలీజ్.

నేడు సా॥ 2-30 గం॥ మ్యాట్నీతో ప్రారంభం

అత్యద్భుత సాహస కృత్యములతో వినోదమునిచ్చు వీరోచితగాథా చిత్రం.

శ్రీకృష్ణ బాలాజీ ప్రొడక్షన్స్

ఆదర్శవీరులు

(తెలుగు)

ఒకే పర్యాయం:-

సాగర్-హైదరాబాద్ ★ చిత్రా-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 గం.

రాజరాజేశ్వరి వరంగల్ శ్రీనివాస్ రామవరం

—ఈస్టిండియా విడుదల.

నేడే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల

అగర్‌వాల్ ప్రొడక్షన్స్ వారి:

అమృతమంథన్

తా: ఉపాకిరన్, మన్‌హర్ దేశాయ్, సుందర్, ఉల్లాస్.

దర్శకత్వం మరియు సంగీతం:- యస్. యన్. త్రిపాఠి.

అశోక్ హైద్రాబాద్. —ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు రీగల్- పురానాపూల్.

—త్రి సినీ కార్పొరేషన్ రిలీజ్.

నేడే మ॥ 2 గంటలకు గొప్ప విడుదల

క్రమమైన ఆటలు:

జంట నగరములలో మొదటిసారి నడుపబడుచున్నది.

యం. వి. రామన్‌వారి:

అతిశయపెణ్ (తమిళం)

(అన్ని నృత్యములు టెక్నికలర్ మరియు గేవాకలర్‌లో గలవు)

తారలు: నాగేశ్వరరావు, వైజయంతిమాల.

నిర్మాత దర్శకులు: యం. వి. రామన్

మనోహర్-సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: 2-0, 6-0, 9-30 గం॥
సోమవారం నుండి 3 ఆటలు: 6-0, 9-30 గం॥

కొడుకు చదువుకోసం తండ్రి పాట్లు
కూతురు పెళ్ళికి తండ్రి తంటాలు
చెల్లెలి మేలుకు అక్కగారి త్యాగం
మిత్రుల మంచికి మిత్రుని ఆరాటం---

కుటుంబంలో అందరినీ ఆకర్షిస్తున్న సినిమా



నటీనటులు:

సావిత్రి,
నాగేశ్వరరావు,
జగ్గయ్య,
రాజశ్రీ,
రేలంగి,
గిరిజ,
రమణారెడ్డి,
డా॥ శివరామకృష్ణయ్య
డా॥ రాజారావు.

గెస్టులు:-
గుమ్మడి,
నాగయ్య

దర్శకుడు: వి. మధుసూదనరావు

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు నిర్మాతలు: రంగారావు, రాజేంద్రప్రసాద్

జంట నగరాలలో మొదటి వారంలో 50,000 మందికి పైగా చూచారు.

నేటినుండి సంయుక్త 4 వ వారం

కమల్ హైదరాబాద్ & ప్యారడైజ్ (ఎయిర్ కండిషన్డ్) సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు మ॥ 2-30, సా॥ 6-00, రా॥ 9-30 గం॥

ఇంకా లక్ష్మి- వరంగల్ శశిమహల్ రాయ్‌చూరులలో 2 వ వారం నడుచుచున్నది.

నేడే చూడండి ---వాణి రిలీజ్.....

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd Golkonda Printing press Hyderabad A P